# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 59 శనివారం 15 ఏప్రిల్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




# సమాజంలో మార్పు కోసం అంబేద్కర్ భావజాలం

**ప్రజా తపన ,హైదరాబాద్:**

హైదరాబాద్ నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరాన 125 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రకాశ్ అంబేద్కర్‌తో కలిసి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహంపై హెలికాప్టర్ ద్వారా గులాబీ పూల వర్షం కురిపించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రకాశ్ అంబేద్కర్ మాట్లాడారు. దేశంలోనే అత్యంత భారీ విగ్రహం ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ధన్యవాదాలు చెప్పారు. అంబేద్కర్ కలలుగన్న ఆశయాలు సాధించినప్పుడే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అని వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు అంబేద్కర్ భావాజాలం అవసరమని అభిప్రాయపడ్డారు. రూపాయి సమస్యపై 1923లోనే అంబేద్కర్ పరిశోధన పత్రం రాశారని గుర్తుచేశారు. తెలంగాణలో దళితుల అభివృద్ధికి తీసుకొచ్చిన దళిబంధు పథకం ఎంతో గొప్పదని కొనియాడారు. నిమ్న వర్గాల ఉన్నతి కోసమే అంబేద్కర్ పరితపించారని అన్నారు. అలాంటి మార్గాన్నే ఇవాళ దేశంలో కేసీఆర్ ఎంచుకున్నారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణతో కేసీఆర్ కొత్త శకానికి నాంది పలికారని తెలిపారు. పొట్టి శ్రీరాములు బలిదానంతో అంబేద్కర్ చలించిపోయారని, అందుకే రాష్ట్రాల ఏర్పాటు కోసం స్పష్టమైన విధానాన్ని రూపొందించారని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిందని అన్నారు. సుదీర్ఘ పోరాటం తర్వాత సాధించిన తెలంగాణను కేసీఆర్ అభివృద్ధి వైపు విజయవంతంగా నడిపిస్తున్నారని ప్రశంసించారు. అంతేగాకుండా.. దేశ ఆర్థిక వ్యవస్థను బలపర్చేందుకు కేసీఆర్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, ఆయనతో పాటు దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ముందుకు రావాలని సూచించారు.బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ ఆదర్శండాక్టర్

(మిగతా 3లో)

# డా. అంబేద్కర్ కు సీఎంజగన్ నివాళులు



**ప్రజా తపన ,తాడేపల్లి**

బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్.. దేశం గర్వించదగ్గ మేధావి అని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు అంబేద్కర్ జయంతి సందర్భంగా అయన కు నివాళులర్పించారు.

సీఎం మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ మేధావుల్లో అగ్రగణ్యుడు, మహోన్నతుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్.. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి అంటూ ప్రశంసలు కురిపించారు . న్యాయ, సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఆధ్యాత్మిక, తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి.. దేశ రాజకీయ, ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి. వాటికి గట్టి పునాదులు వేసిన రాజ్యాంగ నిర్మాత అని అభివర్ణించారు.. భేదభావాలు మరిచేలా మానవత్వం పరిఢవిల్లేలా ఆయన చేసిన కృషి మరువలేం.. ఆ మహనీయుడి బాటలో నడుస్తూ పేదరిక నిర్మూలనలో, సామాజిక న్యాయ సాధికారతలో చారిత్రక అడుగులు ముందుకేశాం.. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అంటూ ట్వీట్ చేశారు.



## వివేక హత్య కేసులో కీలక పరిణామం

### ఉదయ్ కుమార్ రెడ్డి అరెస్టు

**ప్రజా తపన ,కడప :**

మాజీ మంత్రి వివేకా హత్య కేసులో సీబీఐ అధికారులు వడివడిగా అడుగులు వేస్తున్నారు. ఈ కేసు త్వరలోనే కొలిక్కి వచ్చే అవకాశ ముందని తెలుస్తోంది. నేడు సీబీఐ అధికారులు ఈ కేసుకు సంబంధించి మరొకరిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో సుదీర్ఘంగా విచారణ జరిపిన సీబీఐ అధికారులు.. నేడు పులివెందులకు చెందిన ఉదయ్ కుమార్ రెడ్డిని అరెస్టు చేశారు. గూగుల్ టేక్ ఔట్ సమాచారం

(మిగతా 3లో)

# అమిత్ షా బెంగాల్ పర్యటన వేళ కలకలం

### కారులో 3400 డిటోనేటర్లు..!

**ప్రజా తపన ,కోల్‌కతా:**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన వేళ.. పశ్చిమ బెంగాల్ లో భారీగా పేలుడు పదార్థాలు లభ్యమవడం కలకలం రేపుతోంది. బీర్‌భూమ్ జిల్లాలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఓ కారులో 3400 డిటోనేటర్లను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.



కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుక్రవారం బీర్‌భూమ్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన నేపథ్యంలో జిల్లాలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అయితే ఈ జిల్లాలోని గుస్లారా బైపాస్ సమీపంలో రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ఓ స్కార్పియో కారు అనుమానాస్పదంగా కన్పించింది. బుధవారం నుంచి ఆ వాహనం అక్కడే ఉండటంతో అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కారును తనిఖీ చేయగా.. అందులో 17 బాక్సులు ఉన్నాయి. వాటిని తెరిచి చూడగా ఒక్కో బాక్సులో 200 వరకు జిలెటిన్ స్టిక్స్ ఉన్నాయి. దీంతో పోలీసులు వెంటనే బాంబు స్క్వాడ్‌ను పిలిపించి పేలుడు పదార్థాలను నిర్వీర్యం చేశారు. అనంతరం కారును స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అమిత్ షా పర్యటనకు ఒక రోజు ముందు ఈ ఘటన చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. గతేడాది జులైలోనూ బీర్‌భూమ్ జిల్లాలో పెద్ద ఎత్తున పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. ఓ పిక్‌అప్ వ్యాన్‌లో 81వేల డిటోనేటర్లను గుర్తించిన పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు. భారీ పేలుళ్లకు వారు చేసిన కుట్రను పోలీసులు భగ్నం చేశారు. ఈ కేసును కేంద్ర హోంశాఖ జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు

(మిగతా 3లో)



## కేజ్రీవాల్‌కు సీబీఐ నోటీసులు

**న్యూఢిల్లీ:ప్రజాతపన :**

దిల్లీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. దిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ కు సీబీఐ నోటీసులు జారీ చేసింది. ఆదివారం విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. విచారణలో భాగంగా.. దిల్లీ

(మిగతా 3లో)

# కేంద్ర నిధులు రాకపోతే బిచ్చం అడుక్కుంటా

### ఢిల్లీకి మాత్రం వెళ్లబోను మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

**ప్రజా తపన ,కోల్‌కతా :**

కేంద్ర ప్రభుత్వ నిధులపై తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 వరకూ కేంద్ర నిధులు ఇక రాబోవనే ప్రచారం జరుగుతోం దని ఆమె చెప్పారు. అంతేకాదు అవసరమైతే చీరకొంగుపట్టి బెంగాలీ మాతల దగ్గర బిచ్చం అడుక్కుంటాను కానీ బిచ్చమెత్తుకునేందుకు ఢిల్లీకి మాత్రం వెళ్లబోనని దీదీ చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికలకు గడువు దగ్గరపడుతుండటంతో మమత వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది. ఓ పక్క ప్రతిపక్షాల మధ్య ఐక్యత కోసం బీహార్ సీఎం నితీశ్ సారథ్యంలో ఢిల్లీలో సమావేశాలు జరుగుతుండగా కేంద్ర నిధులపై మమత చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతు న్నాయి. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమబెంగాల్‌లో 42 స్థానాలకు గాను



తృణమూల్ 22 చోట్ల గెలిచింది. బీజేపీ 18 చోట్ల గెలిచింది. 2014లో తృణమూల్ 34 సీట్లను గెలుచుకుంది. అయితే 2019కి వచ్చేసరికి పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ దూసుకుపోయింది.

(మిగతా 3లో)

# కుప్పకూలిన పాదచారుల వంతెన

### 40 మందికి గాయాలు

**ప్రజా తపన ,ఉదయ్‌పూర్:**

జమ్ముకశ్మీర్ లో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఉదమ్‌పూర్ జిల్లాలో పాదాచారుల వంతెన కుప్పకూలింది. ఈ ఘటనలో 40 మందికి పైగా గాయపడ్డారు. బైశాఖీ ఉత్సవాల్లో భాగంగా బేణీ సంగమం ప్రాంతంలో బెయిన్ గ్రామంలోని చెనానీలో ఈ ఘటన చోటుచేసుకుంది. డివిజినల్ కమిషనర్ రమేశ్ కుమార్ తెలిపిన వివరాల



ప్రజా తపన
prajathapana.com

**ప్రజాతపన ప్రతినిధి :**

ఒక మనిషి లో ఇన్ని పార్శ్వాలు చూడడానికి అవుతుందా, దోచుకుని దాచేసుకుందామనే ఈ రోజుల్లో సాయం కోసం చేయి చాచిన వారందరికీ ఆయన ఓ కల్పవృక్షంలా కనికరిస్తుంటాడు. గోశాల, చెట్లు పెంపకం, సాహితీ కార్యక్రమాలు, పేద పిల్లల విద్య, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. ఒకే మనిషి ఇంత చేయవచ్చా అని ఆశ్చర్యపోతాం. ఇవన్నీ ఒకరే చేస్తున్నారు వారెవరు అంటే హిందూపురంలో ఉంటూ టీచర్ గా నివృత్తి పొంది తన జీవితాన్ని దానధర్మాలకు, సేవా రంగాలకు వినియోగిస్తున్న ఓ అకుంఠిత దీక్షా దక్షుడు **మల్లెల చినగంగాధర్.** సేవకు పర్యాయపదం, ఆప్తులకు ఆనంద నిలయం. ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్న ఈ గొప్ప వ్యక్తి గురించి ఈ చిన్న ఇంటర్వ్యూ.



# సేవకు పర్యాయపదం

# ఆప్తులకు ఆనంద నిలయం





**నమస్కారం సార్ మీ బాల్యమంతా ఎక్కడ గడిచింది?**

నా బాల్యమంతా పెనుగొండ తాలూకా ఆడదాకులపల్లిలో మా తల్లిదండ్రుల చెంతనే గడిచింది. ప్రాథమిక విద్య కూడా అక్కడే గడిచింది.

**సేవ చేయాలనే స్ఫూర్తికి ప్రేరణ ఎవరు?**

భగవాన్ శ్రీ పుట్టపర్తి సాయిబాబా, రామకృష్ణ పరమహంస, సేవా మందిరం లింగన్న, మా తల్లిదండ్రులు ఇలా ఎందరో మహానుభావులు వారందరూ దైవ స్వరూపులు వారందరికీ వందనాలు.

**భగవద్గీతను ఎందుకు ఉచితంగా అందరికీ పంచుతున్నారు, ఆ ఆలోచన ఎలా వచ్చింది?**

మనిషి తనని తాను ఉద్ధరించుకోవడానికి, ఉత్తమమైన జ్ఞానాన్ని పొందడానికి, సమాజ సేవ చేయడానికి, విశ్వశాంతిని సాధించాలనే ఉద్దేశంతోనే పాఠశాలకు, ఆశ్రమాలకు, సేవా సంఘాలకు ఉచితంగా నాటినుండి నేటి వరకు నిరవధికంగా పంచుతూనే ఉన్నాను. మరణానంతరం నీవు ఎంత సంపాదించింది కాదు ఎంతమందికి ఆపదలో ఉన్న వారికి దానం చేశావని ప్రశ్నించుకుంటే వాస్తవం తెలుస్తుంది భగవంతుడు కూడా ఈ విషయాన్ని నిలదీసి ప్రశ్నిస్తాడు. దానం చేసింది మనది, దాచుకున్నది పరులది. పాపాలు చేస్తే నరకానికి దానధర్మాలు చేస్తే స్వర్గ ప్రాప్తి అనేది నేను నమ్మిన సిద్ధాంతం.

**మీరు చేసిన దానధర్మాల పల్లె మీ కుటుంబంలోని సంతానమంతా స్థిరపడ్డారని అనుకుంటున్నారా?**

కచ్చితంగా అవునంటాను, నా కుమారులు ఇద్దరు డాక్టర్లు, వారి భార్యలు కూడా డాక్టర్లే. ప్రస్తుతం మేమంతా సంతోషంగా ఉంటున్నాం.

**మీరు చేసే దానధర్మాలకు మీ భార్య సహకారం ఎంతవరకు ఉంటుంది, ఆవిడేమో అడ్డు చెప్పరా?**

ఎవరి యొక్క ధార్మిక బుద్ధితో వారు చేస్తూనే ఉన్నారు అలాంటప్పుడు నేను చేసే ధార్మిక కార్యక్రమంలో ఎవరి ప్రమేయం కూడా ఏమీ ఉండదు. దైవానుగ్రహము, గీతామాత ఆశీస్సుల వల్ల నేను దానాలు చేయగలుగుతున్నాను. సంసార సమైక్యత భావన శ్వాస ఉన్నంతవరకు తగ్గదు పోదు నా విశ్వాసం.

**ఏ రంగాలకు మీరు సేవలందిస్తుంటారు.**

విద్య, వైద్య రంగాలకు, సాహిత్య సాంస్కృతిక రంగాలకు, ఆధ్యాత్మిక రంగాలకు, సామాజిక పునరుత్తేజన కార్యక్రమాలు అన్నింటికీ నా సహాయ సహకారాలు తప్పకుండా ఉంటాయి.

**ధర్మం, సత్యం, సేవ వీటి గురించి మీరేం చెప్తారు.**

ధర్మం సత్యం సేవ ఇవి సత్వగుణములు, పంచేంద్రియముల చేత, జ్ఞానేంద్రియముల చేత, కర్మేంద్రియాముల చేత త్రికరణ శుద్ధిగా కర్మలు ఆచరించినప్పుడు తప్పకుండా దైవ ప్రాప్తి, జ్ఞాన ప్రాప్తి,ఆత్మ ప్రాప్తి, కలుగుతాయి. వాటికి భిన్నంగా నడుచుకున్నప్పుడు నరక ప్రాప్తి తప్పదు.

**భగవద్గీతను నేటికీ ప్రచారం చేయవలసిన అవసరం ఉందంటారా?**

భగవద్గీతను పుట్టినప్పటి నుండి చనిపోయే వరకు ప్రచారం చేయవలసిన అవసరం ఉందని నేను నమ్ముతాను అందుకే నిరంతరం ప్రచారం చేస్తున్నాను. గీత చదవడం వల్ల వైషమ్యాలు తొలగి సంపూర్ణ శాంతి వర్ధిల్లుతుందని నా అభిప్రాయం.

**మీ సాహిత్య జీవితం ఎలా కొనసాగుతోంది?**

ప్రస్తుతం నాకు 77 సంవత్సరాలు కాబట్టి శరీర పటుత్వం సన్నగిల్లడం వల్ల సాహిత్య జీవితం మందకొడిగా సాగుతుంది అయినా భయభ్రాంతులు లేవు సాహిత్యాన్ని సేవారంగాన్ని రెండింటిని సమాన స్థాయిలో ముందుకు తీసుకెళ్తాను. రాయడం అయిన తగ్గిస్తానేమో గాని, సేవలను మాత్రం పంచుతూనే ఉంటాను.







**ఎంతోమందికి మీరు సహాయం చేస్తుంటారు కదా, దాన్ని దుర్వినియోగం చేసుకున్నటువంటి వాళ్ళు ఎవరైనా ఉన్నారా? సహాయం పేరుతో మోసం చేసిన వాళ్ళు ఎవరైనా ఉన్నారా?**

వాళ్లు నన్ను మోసం చేయాలని ఆలోచిస్తే ఆలోచించవచ్చేమో గాని, నేను మాత్రం వాళ్లు మోసం చేస్తారని ఊహించని కూడా ఊహించను, నేను పంచే డబ్బు ఏదో రూపంలో ఎవరికో ఒకరికి సహాయం అవుతుంటుంది కదా. ముందు మనం చేయాల్సిన దానధర్మాలు చేద్దాం. అవి ఎక్కడికి ఆగిపోవు ఈ కాలచక్రం తిరుగుతూనే ఉంటుంది. ఎక్కడో ఒక చోట ఎవరికో ఒకరికి ఉపయోగపడుతూనే ఉంటుంది. కాబట్టి నన్ను ఎవరైనా మోసం చేస్తారేమో అని నేను అసలు ఆలోచించనే ఆలోచించను.

**ఇంత వయసులో కూడా చక్కటి ఆరోగ్యంతో అన్ని పనులు మీరే చేసుకుంటున్నారు ఆరోగ్య రహస్యం ఏంటి?**

సాధ్యమైనంత వరకు ప్రకృతి ధర్మాలను ఆచరించడం, భౌతిక, లౌకిక, ఆశలకు, కోరికలకు, స్వార్థానికి, ఒత్తిళ్లకు లొంగకుండా ఉండడమే నా ఆరోగ్య రహస్యం.

**ఆధ్యాత్మిక చింతన అవసరమంటారా?**

ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికి అవసరమే, అది లోపించడం వల్లే వ్యక్తి, కుటుంబ, దేశ, ప్రపంచ, యుద్ధాలు జరుగుతున్నాయి వీటివల్ల సమాజంలో అశాంతి తాండవమాడుతుంటుంది. మనిషి తనను తాను మార్చుకోవాలి అప్పుడు ప్రపంచం మారుతుంది.

**నేటి సమాజం గురించి మీరేం చెబుతారు?**

నేటి సమాజంలోని మనుషుల గురించి చెప్పాలంటే చాలా బాధేస్తుంది. నేటి తరానికి దశ దిశ కరువైనట్లుగా అనిపిస్తుంది ఎక్కడ చూసినా అరాచకాలు కనిపిస్తున్నాయి. కుల, వర్గ, వర్ణ వైశ్యామ్యాలు, స్వార్థం విపరీతంగా పెరిగిపోయాయి. వీటికి కారణం అజ్ఞానం, అవిద్య, పై కారణాలన్నీ దేశ సమైక్యతకు హాని చేసేవి, కొన్ని ధార్మిక సంస్థలు ప్రయత్నాలు చేస్తున్నాయి అవి సఫలం కావాలని కోరుకుంటున్నాను.

నా వంతుగా సమాజంలో ఉన్న అరమరకల గురించి వాటినివారణోపాయాల గురించి, పద్య రూపంలో సుగంధ గంగాధరం చతఉశ్శతఇ అనే గ్రంథం రచించి సమాజానికి అర్పించాను.

సంపద ఎంత ఉన్నా బలగం ఎంత ఉన్నా శాంతి లేకపోతే అన్నీ కూడా సున్నా అనే విషయాలన్నది నేను చెప్పదలుచుకున్నాను. అందరికీ కృతజ్ఞతలు.

# సమాజంలో మార్పు కోసం అంబేద్కర్ భావజాలం

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలంగాణ సీఎస్ శాంతికుమారి అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్దదైన అంబేద్కర్ విగ్రహాన్ని రూ.146 కోట్లతో నిర్మించి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఆవిష్కరింపచేసుకోవడం గొప్ప విషయం అన్నారు. ఓ అధికారిగా ఇంత గొప్ప కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. బోధించు.. సమీకరించు.. పోరాడు అన్న అంబేద్కర్ సూక్తి ప్రతి ఒక్కరికీ ఆచరణీయమన్నారు. ఈ తొమ్మిదేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని సీఎస్ అన్నారు.




ఇక సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దేశానికే ఆదర్శమని, అలాగే రైతు బంధు, కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి అనేక స్కీములతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో తీసుకెళ్లుతున్నారని అన్నారు. బౌద్ధభిక్షువులకు సీఎస్ ధన్యవాదాలు తెలిపారు.

# వివేక హత్య కేసులో కీలక పరిణామం

(మొదటిపేజీ తరువాయి)

ఆధారంగా సీబీఐ విచారణ నిర్వహించింది. వివేకా హత్య రోజు నిందితులతో కలిసి ఉదయ్ కుమార్ రెడ్డి తిరిగినట్టు అధికారులు గుర్తించారు. హత్యలో ఉదయ్ కుమార్ రెడ్డి పాత్ర ఉన్నట్లు నిర్ధారణ అయినట్టు తెలుస్తోంది. తన కుమారుడు అర్ధరాత్రి వరకు ఇంటికి రాకుండా నిందితులతో తిరిగాడని ఉదయ్ తల్లి బహిరంగంగా చెప్పారు.

గత సీబీఐ ఎస్పీ రాంసింగ్ పై ఉదయ్ కుమార్ కేసు పెట్టిన విషయం తెలిసిందే. అప్పట్లో తనని వేధింపులకు గురిచేస్తున్నాడని రామ్ సింగ్ పై ఆరోపణలు చేశాడు. వైఎస్ భారతి తండ్రి ఈసీ గంగిరెడ్డి హాస్పిటల్లో ఉదయ్ తండ్రి ప్రకాశ్ రెడ్డి కాంపౌండర్‌గా పనిచేస్తున్నాడు. ఈసీ గంగిరెడ్డి ఆదేశాలతో వైఎస్ వివేక మృతదేహానికి ప్రకాష్ రెడ్డి కుట్లు వేసినట్టు తెలుస్తోంది. సునీల్ బెయిల్ పిటిషన్ కౌంటర్‌లో ఉదయ్ కుమార్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి పాత్రలను సీబీఐ వెల్లడించింది. ఉదయ్‌ను కడప నుంచి హైదరాబాద్‌కి అధికారులు తరలిస్తున్నారు. హైదరాబాద్‌లో మేజిస్ట్రేట్ ముందు ఉదయ్‌ను సీబీఐ హాజరు పరుచనుంది.

# అమిత్ షా బెంగాల్ పర్యటన వేళ కలకలం

(మొదటిపేజీ తరువాయి)

అప్పగించింది. ఆ దర్యాప్తు కొనసాగుతుండగా.. తాజాగా ఇదే ప్రాంతంలో మరోసారి పేలుడు పదార్థాలు లభ్యమవడంతో ఎన్ఐఏ దీనిపై దృష్టి సారించింది.

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమబెంగాల్ లో 42 లోక్‌సభ సీట్లకు గానూ 35కు పైగా సీట్లలో భాజపాను గెలిపించాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. ఈ లక్ష్యాన్ని తాము సాధిస్తే.. 2025 తర్వాత తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి కాలం మనుగడ సాగించదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీదీ సర్కార్‌కు ఇంకా 2026 మే వరకు గడువు ఉన్న నేపథ్యంలో బీర్భుమ్ జిల్లా పర్యటనలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల రాష్ట్రంలోని పలుచోట్ల శ్రీరామ నవమి ర్యాలీల్లో తలెత్తిన ఘర్షణల అంశాన్ని ప్రస్తావించిన అమిత్ షా.. మమతా బెనర్జీ హిట్లర్ తరహా పాలనను నడుపుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. బెంగాల్‌లో 35 సీట్లకు పైగా సాధించి కేంద్రంలో తాము మళ్లీ అధికారంలోకి వస్తే శ్రీరామనవమి ర్యాలీలపై దాడి చేయడానికి ఎవరూ సాహసం చేయరన్నారు.

ప్రస్తుతం ఎంపీగా, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న తన మేనల్లుడు అభిషేక్ బెనర్జీని సీఎంని చేయాలని మమతా బెనర్జీ కలలు కంటున్నారని అమిత్ షా అన్నారు. కానీ, బెంగాల్‌తో తదుపరి సీఎం భాజపా నుంచే అవుతారని వ్యాఖ్యానించారు. అవినీతి తృణమూల్ కాంగ్రెస్‌పై పోరాడేది, ఓడించేది ఒక్క భాజపా మాత్రమేనన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో భాజపా 18 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే. మరోవైపు, అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తృణమూల్ కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఆయన వ్యాఖ్యలు అప్రజాస్వామికం, రాజ్యాంగవిరుద్ధమని మండిపడింది.

# కేజ్రీవాల్‌కు సీబీఐ నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

మద్యం విధానంపై సీబీఐ కేజ్రీవాల్‌ను ప్రశ్నించనుంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో పలువురిని సీబీఐ అరెస్టు చేసింది. వారి రిమాండ్ రిపోర్టులో కేజ్రీవాల్ పేరు ప్రస్తావనకు వచ్చిన నేపథ్యంలో సీబీఐ తాజాగా నోటీసులు జారీ చేసింది. ఈ కేసుతో సంబంధం ఉన్న ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాను కూడా సీబీఐ విచారించిన సంగతి తెలిసిందే.

ఢిల్లీ మద్యం విధానంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని లెఫ్టినెంట్ గవర్నర్ వినయ్‌కుమార్ సక్సేనా 2022 జులై 20న కేంద్ర హోంశాఖకు లేఖ రాయడంతో ఈ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. దాన్ని పరిగణనలోకి తీసుకుని దర్యాప్తు జరపాలని ఆదేశిస్తూ హోంశాఖ డైరెక్టర్ ప్రవీణ్‌కుమార్ సీబీఐ అవినీతి నిరోధక విభాగానికి లేఖరాయడంతో సీబీఐ కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్‌లో ఏ1గా సిసోదియా పేరును చేర్చింది. సమాంతరంగా ఇదే కేసును దర్యాప్తు చేస్తున్న ఈడీ ఇప్పటి వరకు సమీర్ మహేంద్రు, విజయ్‌నాయర్, పి.శరత్‌చంద్రారెడ్డి, బినయ్‌బాబు, అభిషేక్ బోయిన్‌పల్లి, అమిత్ అరోడా, మాగుంట రాఘవరెడ్డిలను అరెస్ట్ చేసింది. తెలంగాణ ఎమ్మెల్సీ కవితను కూడా ఇటీవల ఈడీ విచారించింది.

# కేంద్ర నిధులు రాకపోతే బిచ్చం అడుక్కుంటా

(మొదటిపేజీ తరువాయి)

దాదాపు సగం ఎంపీ సీట్లను దక్కించుకోగలిగింది. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీ, తృణమూల్ మధ్య టఫ్ ఫైట్ నడిచింది. అయితే మమత పార్టీ 294 స్థానాలకు 215 చోట్ల నెగ్గి స్వీప్ చేసింది. బీజేపీ 70 స్థానాలతో ప్రధాన ప్రతిపక్షమైంది .పశ్చిమబెంగాల్‌లో బీజేపీ బలపడుతున్నప్పటినుంచీ దీదీకి, బీజేపీకి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. తృణమూల్ పార్టీలోని కీలక నేతలను పార్టీలో చేర్చుకోవడంతో జాతీయ ంవాద అంశాలతో బెంగాల్‌లో బీజేపీ పాగా వేసింది. దీనికి తోడు శారదా చిట్‌ఫండ్ స్కాం, మైనింగ్ స్కాం, ఇసుక స్కాం, టీచర్ రిక్రూట్‌మెంట్ స్కాం పాటు అనేక కుంభకోణాల్లో తృణమూల్ మంత్రులు చిక్కుకున్నారు. అనేక సందర్భాల్లో టీఎంసీ మంత్రులు నగదుతో సీబీఐ, ఈడీలకు దొరికిపోయారు. ప్రస్తుతం అనేకమంది టీఎంసీ మంత్రులు జైళ్లలో ఉన్నారు. దీనికి తోడు శ్రీరామనవమి సందర్భంగా అల్లర్లు జరగడంతో కమలనాథులు మమత సర్కారును ఇరుకునపెడుతున్నారు. దీంతో బీజేపీకి, టీఎంసీకి క్షణం పడని వాతావరణం నెలకొంది. రెండు పార్టీల నేతలూ ఢీ అంటే ఢీ అంటున్నారు. దీంతో పశ్చిమబెంగాల్‌లో తరచూ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ బెంగాల్‌లో రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. సాధ్యమైనన్ని ఎక్కువ స్థానాలు సంపాదించి విపక్షాల ప్రధాని అభ్యర్థిగా నిలవాలని మమత తలపోస్తున్నారు. ఈ తరుణంలో ఆమె కమలనాథులపై విమర్శల తీవ్రతను పెంచారు.

# రాజస్థాన్ కాంగ్రెస్ కు చికిత్స తప్పదా

**జైపూర్ :**

రాజస్థాన్ రాజకీయాల్లో చిచ్చు ఆరడం లేదు. అశోక్ గహ్లాట్‌పై నిరసన వ్యక్తం చేస్తూ ఇటీవల సచిన్ పైలట్ నిరాహార దీక్ష చేశారు. దీనిపైనా అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నో నెలలుగా రాజస్థాన్ కాంగ్రెస్‌లో ఉన్న విభేదాలను చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తోంది హైకమాండ్. కానీ అది సాఫీగా సాగడం లేదు. త్వరలోనే ఎన్నికలు జరగనున్నాయి. ఇలాంటి కీలక తరుణంలో ఈ సవాలు కాంగ్రెస్‌ను ఇబ్బంది పెడుతోంది. అందుకే...పార్టీలో భారీ మార్పులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాజస్థాన్ కాంగ్రెస్ చీఫ్ సుఖ్‌జింద్వర్ రంధ్వా...అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో భేటీ అయ్యారు. రాజస్థాన్‌లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను వివరించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి గురించీ ప్రస్తావించారు. ఎన్నో ఏళ్లుగా అంతర్గత విభేదాలతో మథన పడుతున్న రాజస్థాన్ కాంగ్రెస్‌లో భారీ మార్పులు చేసేందుకు ఈ సమావేశంలోనే చర్చించినట్టు సమాచారం. ఎన్నికల ప్రణాళికకు సిద్ధమవాల్సిన సమయంలో ఇద్దరు కీలక నేతలు ఇలా విభేదాలతో దూరం అవడం సరికాదని భావిస్తోంది. అందుకే సంస్థాగతంగా కీలక మార్పులు చేయాలని చూస్తోంది. ఇప్పటికే పైలట్‌కు వార్నింగ్ ఇచ్చింది హైకమాండ్. కానీ ఆయన మాత్రం ఈ హెచ్చరికల్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇప్పటికే చాలా ఓపిక పట్టామని, ఇలా చేయడం సరికాదని చెబుతున్నా లెక్క చేయడం లేదు. సొంత పార్టీపై తిరుగుబాటు చేస్తున్న సచిన్ పైలట్ నిరాహార దీక్ష పూర్తి చేసుకున్నారు. ఇక తరవాత ఏం చేయనున్నారన్నదే ఆసక్తికరంగా మారింది. అధిష్ఠానాని ఝలక్ ఇచ్చే పనిలో ఉన్నారా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి ప్రత్యేకంగా పార్టీ పెడతారన్న ఊహాగానాలూ వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే ఆయన ఢిల్లీకి వెళ్లడం ఈ ఆసక్తిని మరింత పెంచింది. అధిష్ఠానంతో స్పెషల్ మీటింగ్ ఉన్నట్టు సమాచారం. సీనియర్ నేతలతో సమావేశమవుతారన్న వార్తలు వినిపిస్తున్నా... దీనిపై ఇంకా ఎలాంటి క్లారిటీ రాలేదు. కాంగ్రెస్ శ్రేణులు కూడా ఈ వివాదంపై పెద్దగా మాట్లాడటం లేదు. తమ ప్రభుత్వం అవినీతి పరులపై కఠిన చర్యలు తీసుకోవడం లేదంటూ నిరాహార దీక్ష చేశారు పైలట్. ఇది హైకమాండ్‌ని అసహనానికి గురి చేస్తోంది. ఈ ఎపిసోడ్ మొత్తంలో సైలెంట్‌గా ఉన్న సీఎం అశోక్ గహ్లోట్ ప్రెస్ మీట్ పెట్టే అవకాశాలున్నాయి. ఇక మరో ఆసక్తికరమైన విషయం ఏంటంటే...నిరాహార దీక్ష చేసిన సమయంలో పైలట్ కాంగ్రెస్ పేరుని కానీ గుర్తుని కానీ వాడుకోలేదు. సింగిల్‌గా ఓ స్టేజ్‌పై కూర్చుని దీక్ష చేశారు. ఇదే ఇప్పుడు చర్చనీయాంశమైంది. కాంగ్రెస్‌ను వీడుతున్నట్టు పైలట్ పరోక్షంగా సంకేతాలిచ్చారా..? అన్న సందేహమూ కలుగుతోంది. పైగా ప్రస్తుత ముఖ్యమంత్రి అశోక్ గహ్లోట్‌ను టార్గెట్‌గా చేసుకుని విమర్శలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ నేత వసుంధర రాజేపై అవినీతి ఆరోపణలు వచ్చినా చర్యలు తీసుకోలేదని మండి పడ్డారు. మొత్తానికి ఇక్కడి రాజకీయాలు మలుపుల మీద మలుపులు తీసుకుంటున్నాయి.

# విజయనగరంలో మహిళల పార్కు

**విజయనగరం:**

: ఓ వైపు ఇంట్లో ఇల్లాలిగా.. మరోవైపు పోటీ ప్రపంచంలో పురుషులకు దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలకు ఆహ్లాదాన్ని పంచేలా విజయనగరం నడిబొడ్డున ప్రత్యేకంగా పార్కు సిద్ధమైంది. మహిళలను ఆకర్షించేలా.. ఆరోగ్యం పంచేలా సకల సదుపాయాలున్న ఈ పార్కు త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్, విజయనగరం శాసనసభ్యుడు కోలగట్ల వీరభద్రస్వామి చొరవతో కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రకాశం పార్కును ప్రత్యేకించి మహిళల కోసం తీర్చిదిద్దారు. అర్బన్ గ్రీన్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమృత్ పథకం కింద మంజూరైన రూ.1.10 కోట్లు, కార్పొరేషన్ సాధారణ నిధులు మరో రూ.90 లక్షలతో పార్కు నిర్మాణ పనులు పూర్తి చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8నే తొలుత దీన్ని ప్రారంభించాలనుకున్నా.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాయిదా పడిరది. త్వరలోనే రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా చేతుల మీదుగా ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గతంలో ఇక్కడ ప్రకాశం పార్కు ఉండేది. సుమారు దశాబ్ద కాలంగా ఆదరణకు నోచుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి చొరవతో దీన్ని సుమారు రూ.2 కోట్ల వ్యయంతో సుందరంగా తీర్చిదిద్దారు. విజయనగరం పట్టణంలోని నగర పాలక సంస్థ కార్యాలయం ఎదురుగా మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఈ పార్కు.. రాష్ట్రంలోనే మొదటి మహిళా పార్కుగా గుర్తింపు పొందనుంది. ఇందులో మహిళలు, చిన్నారులకు మాత్రమే ప్రవేశం కల్పించాలని నిర్ణయించారు. ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందించుకునేలా సదుపాయాలు కల్పించారు. వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, చిల్డ్రన్ పార్కుతోపాటు.. ఈత సాధన కోసం స్విమ్మింగ్ పూల్‌నూ ఏర్పాటు చేయడం విశేషం. పార్కులో ఎటువైపు చూసినా ప్రకృతి పలకరించేలా.. అందమైన చెట్లు ఆహ్లాదం కలిగిస్తున్నాయి. వీటికితోడు సుందరంగా వివిధ రకాల మొక్కలు నాటారు. పార్కులో వసతుల కల్పన, రోజువారి నిర్వహణ పనుల పర్యవేక్షణకు ప్రత్యేకంగా కమిటీని నియమించాలని భావిస్తున్నారు. కార్పొరేషన్ పాలకవర్గంలో షార్కుకు అనుబంధంగా ఉన్న డివిజన్ల పరిధిలో మహిళా నాయకులకు కమిటీలో అవకాశం కల్పించాలని నిర్ణయించారు.

# అతి పెద్ద అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**హైదరాబాద్:**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నడిబొడ్డున హుస్సేన్ సాగర్ తీరాన 125 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహంపై హెలికాప్టర్ ద్వారా గులాబీ పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఆ పూల వర్షాన్ని సీఎం కేసీఆర్, ప్రకాశ్ అంబేద్కర్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు వీక్షించారు. ఈ సందర్భంగా కేసీఆర్ జై భీమ్ అని నినదించారు. అక్కడున్న ప్రజాప్రతినిధులంతా చప్పట్లతో పూల వర్షాన్ని స్వాగతించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం 125వ జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ టాంక్‌బండ్ సమీపంలో 125 అడుగుల ఎత్తయిన విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు- సీఎం 2016లో ప్రకటించారు. దానికి అనుగుణంగా 2016 ఏప్రిల్ 14న ఎన్టీఆర్ పార్కు పక్కన 11.4 ఎకరాల విస్తీర్ణంలో విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి భూమి పూజ కూడా చేశారు. 2017లో అప్పటి డిప్యూటీ- సీఎం కడియం శ్రీహరి నేతృత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేల బృందం చైనాలో పర్యటించింది. పార్లమెంటు ఆకృతిలో నిర్మిస్తున్న బేస్‌మెంట్‌కు ఆగ్రా, నోయిడా, జైపూర్ తదితర ప్రాంతాల నుంచి



తెప్పించిన ఎరుపు, గోధుమ రంగుల రాళ్లను ఉపయోగించారు. విగ్రహంలోని బూట్లు కాళ్లు, చేతులు, భారత రాజ్యాంగం పుస్తకం, భుజాలు, ముందుకు చూపుతున్నట్లు ఉండే కుడిచేయి, తల తదితరాలన్నింటినీ విడివిడి భాగాలుగా నోయిడాలో కంచుతో తయారుచేసి లారీల ద్వారా తరలించారు. విగ్రహం పటిష్ఠంగా ఉండేందుకు లోపలివైపు స్టీల్ స్ట్రక్చర్‌ను ఉపయోగించారు. విడివిడి భాగాల మొత్తం అమరిక పూర్తయిన తర్వాత పాలీ యూరేథీన్ కెమికల్స్‌తో పాలిషింగ్ చేశారు. టాంక్‌బండ్ నీటి కాలుష్యంతో పాటు గాలిలోని రసాయనాల, వాతావరణ మార్పులతో విగ్రహం షైనింగ్ తగ్గకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నారు. అతి భారీ తుపానులను కూడా తట్టుకునేలా విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

# గుడివాడలో 23 వేల ఇళ్లు

**విజయవాడ :**

గుడివాడలో తాము 23 వేల మంది పేదలకు ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు. చంద్రబాబు 14 ఏళ్లు గుడివాడను గాలికి వదిలేశారని అన్నారు. ఇప్పుడు గుడివాడ వచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని అన్నారు. గుడివాడలో చంద్రబాబు ప్రచారం చేసిన ప్రతిసారి టీడీపీ ఓడిపోయిందని అన్నారు. తాను 2004, 2009లో గుడివాడ నుంచి పోటీ చేసినప్పుడు గెలిచానని, అప్పుడు చంద్రబాబు ప్రచారానికి రాలేదని గుర్తు చేశారు. చంద్ర బాబు జిత్తుల మారి నక్క అంటూ వ్యాఖ్యలు చేశారు.గుడివాడ సభలో ఖాళీ కుర్చీలకు చంద్రబాబు ఉపన్యాసం ఇచ్చి వెళ్లారని, కనీసం ఎన్టీఆర్, బసవతారకం విగ్రహాలు కూడా చంద్రబాబు పెట్టలేదని అన్నారు. తాము పెట్టిన విగ్రహాలకు చంద్రబాబు దండలు వేశారని అన్నారు. ఎన్టీ రామారావు పుట్టిన ఊరు నిమ్మకూరును కూడా హరికృష్ణ ఎంపీగా ఉన్నప్పుడు డెవలప్ చేశారని, చంద్రబాబు చేసిందేమీ లేదని అన్నారు. హరికృష్ణ, జూనియర్ ఎన్టీఆర్‌కు ఉన్న చిత్తశుద్ధి చంద్రబాబుకు లేదని విమర్శించారు. మొన్న నిమ్మకూరులో బస చేసినప్పుడు కూడా బస్సులోనే పడుకున్నారని, ఎవరూ ఇంట్లోకి రానిచ్చి ఆతిథ్యం ఇవ్వలేదని చెప్పారు. పెళ్ళైన 42 ఏళ్లకు అత్తగారి ఇంటికి వెళ్ళి పడుకున్న చంద్రబాబుకు సిగ్గు ఉందా? అంటూ మాట్లాడారు. నిమ్మకూరులో ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలను కట్టించింది నేను, జూనియర్ ఎన్టీఆర్. 60 లక్షలు పెట్టి 2003లో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేయించాం అని అన్నారు. నిమ్మకూరుపై ప్రేమ ఉన్నది సీనియర్ ఎన్టీఆర్, హరికృష్ణ, జూనియర్ ఎన్టీఆర్‌లకు మాత్రమే అని అన్నారు. నిమ్మకూరులో జూనియర్ ఎన్టీఆర్‌కు తప్ప ఎవరికీ ఆస్తులు లేవని చెప్పారు.చంద్రబాబు గురువారం గుడివాడలో మాట్లాడుతూ.. యుగ పురుషుడు ఎన్టీఆర్ తిరిగిన గుడివాడలో నేడు గంజాయి మొక్క వచ్చిందని అన్నారు. ప్రతి ఒక్కరు ఒక జెండా పట్టుకుని రోడ్డు మీదకు వస్తే ఈ బూతుల ఎమ్మెల్యే రోడ్డు మీదకు వస్తాడా అని అన్నారు. ఈ ఎమ్మెల్యేకి రాజకీయ భిక్ష పెట్టింది టీడీపీనే అని, గాడి తప్పిన వీళ్లను చరిత్ర హీనులుగా నిలబెడతామని అన్నారు. ఎన్టీఆర్ గెలిచిన గుడివాడను పేకాట క్లబ్బులుగా మార్చారని, క్యాసినోలు తెచ్చారని అన్నారు. భూ కబ్జాలు, ఇసుక మాఫియా, మట్టి మాఫియా అన్నీ అరాచకాలే అన్నారు. అభివృద్ధి పట్టదని, నోరు విప్పితే బూతులే అన్నారు. అలాంటి వ్యక్తిని ఏం చేయాలో ప్రజలే తేల్చాలని కోరారు.

# లోకేష్ కాళ్లు చూసి జేసీ కంటతడి

**అనంతపురం:**

అనంతపురం మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి కంట తడి పెట్టారు. పాదయాత్రలో లోకేష్ పడుతున్న కష్టాన్ని గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. తాడిపత్రి నియోజకవర్గంలో పాదయాత్ర విజయవంతంగా పూర్తయింది. ఈ అంశంపై మీడియాతో మాట్లాడిన ఆయన కార్యకర్తలు లేకపోతే తాను లేనన్నారు. చంద్రబాబు చేసిన మంచి పనులతో ప్రజల మనిషి అయ్యారని పేర్కొన్నారు.. ఇక, లోకేష్ జనం కోసం పాదయాత్ర చేస్తున్నాడు.. అసలు లోకేష్ కు ఏం తక్కువ..? ఎంతో విలాసవంతమైన జీవితం వదిలేసి.. ప్రజల కోసం పాదయాత్ర చేస్తున్నాడు.. లోకేష్ కాళ్లకు బొబ్బలు వచ్చాయి.. ఆ బొబ్బలను చూస్తే బాదేసిందని జేసీ ప్రభాకర్ రెడ్డి కంట నీరు పెట్టుకున్నారు. “ఆంధ్రప్రదేశ్ ను రక్షించడానికే లోకేశ్ పాదయాత్ర చేస్తున్నావు. ఎన్నో బాధలు పడుతున్నావు.. అయినా పాదయాత్ర ఆపకు. నీ పాదయాత్ర ఇప్పటికే సూపర్ సక్సెస్ అయింది. గాయాలు అయినా పాదయాత్రను కొనసాగిస్తున్నావు. ఎంతోమంది కష్టాలు తెలుసుకుంటున్నావు. మేమున్నామని భరోసా ఇస్తున్నావు. నీ పాదయాత్రకు ఎంతోమంది బ్రహ్మరథం పడుతున్నారు” అని అన్నారు. చంద్రబాబు దంపతులు తమ కుమారుడిని రాష్ట్రం కోసం త్యాగం చేశారని ప్రభాకర్ రెడ్డి అన్నారు. చంద్రబాబు చేసిన పనులు ప్రజలకు ఆయన్ను దగ్గర చేశాయని, కానీ లోకేశ్ ప్రజల మనిషిగా ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. ఎన్టీఆర్ ను చూసినట్టుగా జనం లోకేశ్ ను చూస్తారనిచెప్పారు ‘లోకేశ్..నువ్వు నడుస్తుంటే నాకు బాధేసింది. నా కొడుకు మూడు రోజులు నడిచినందుకే నాకు బాధ అయింది. ఏపీ పిల్లల కోసం నువ్వు పోరాడుతున్నావు. బాధను దిగమింగుకో. నీ కష్టం నేను చూశాను” అంటూ భావోద్వేగానికి గురయ్యారు. తాడిపత్రిలో లోకేష్ పాదయాత్ర ఉద్రిక్తల మధ్య సాగింది. పోలీసులు అడుగడుగునా ఆంక్షలు పెట్టారు. అయినా తాడిపత్రిలో జేసీ బ్రదర్స్ టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాదయాత్రలో పాల్గొన్నారు.

# ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు..

**అదిలాబాద్:**

ఇన్నాళ్లు ప్రజలకు న్యాయం చేయలేక పోయాను అనే బాధ కలిగిందన్నారు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క. హాత్ సే హాత్ జోడో పేరిట ఆయన పాదయాత్ర చేస్తున్న విషయం తెలిసిందే. అయితే.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర లో ప్రజల సమస్యలు చూస్తుంటే.. ఎంతో ఆశతో ప్రజలు ఉన్నారని తెలుస్తోందన్నారు. అడవి బిడ్డలను ? అడవి నుండి దూరం చేస్తుంది ఈ ప్రభుత్వమని ఆయన ఆరోపించారు. ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని, త్వరలో తిరుగుబాటు రానుందని ఆయన వ్యాఖ్యానించారు. పెళ్లికి పందిరి వేసుకున్నా..అడవి బిడ్డలను జైల్లో పెడుతున్నారని, పోడు భూముల కోసం ఎన్నాళ్ళు ఎదురు చూడాలని ఆయన ప్రశ్నించారు.ఆదిలాబాద్ అడవి బిడ్డల వేదనని ఖర్గే ప్రపంచానికి చాటుతారన్నారు భట్టి. కాంగ్రెస్ ప్రజల పార్టీ.. ఏ నాయకుడు బయటకు పోయినా నష్టం లేదని ఆయన అన్నారు. ఇందిరా హయాంలో కూడా కాంగ్రెస్‌ని ఇలాగే దెబ్బ తీసే కుట్ర చేశారని, కాంగ్రెస్ ప్రజల పార్టీ.. ప్రజలే కాపాడతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## వైకాపా, టీడీపీ తోపులాట

**గుడివాడ**

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రాక సందర్భంగా ఎమ్మెల్యే కొడాలి నాని కార్యాలయం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. చంద్ర బాబునాయుడు రోడ్ షో కొడాలి నాని కార్యాలయం మీదుగా వెళ్లనుండగా వైసీపీ కార్యాలయం అయిన శరత్ థియేటర్ ముందు పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. కొద్దిసేపటి క్రితం ఏలూరు మాజీ ఎంపీ మాగంటి బాబు థియేటర్ ముందుగా వస్తుండ గా వైసీపీ కార్యకర్తలకు టిడిపి కార్యకర్త లకు మధ్య తోపులాట జరిగింది. దీం తో శరత్ థియేటర్ వద్ద డిఎస్పీ, ఐదు గురు సిఐలు, టిఆర్ గ్యాస్ వ్యాన్ తో పోలీసు పూర్తి బందోబస్తు నిర్వహించారు.

## విశాఖ ఉక్కుపై కేంద్ర ప్రభుత్వ కుట్రలు

**విశాఖపట్నం**

విశాఖ ఉక్కును తుక్కు తుక్కు చేయాలని కేంద్రం ఆలోచన అని ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ వ్యాఖ్యలు చేశారు. 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించిన పరిశ్రమ ఇది అని.. రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును పరిరక్షించాలని డిమాండ్ చేశారు.విజయ్ సాయి రెడ్డి ఏమైయ్యా రు? స్టీల్ ప్లాంట్ కోసం ఇప్పుడు ఎందు కు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. మెడలు వంచుతామన్న జగన్ ఎందు కు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని నిలదీ శారు. రాష్ట్రం ప్రభుత్వం అఖిల పక్ష సమావేశం నిర్వహించాలన్నారు. 35 ఎంపీలు ఉన్నా.. పార్లమెంట్లో ప్రస్తా వించడం లేదని ఆయన మండిపడ్డా రు.రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజే పీకి కిరణ్ కుమార్ రెడ్డి మద్దతుగా మాట్లాడడం అంటే.. ఏపీకి అన్యాయం చేసినట్టే అని అన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీలు, విశాఖ రైల్వే జోన్ లో అన్యాయం జరుగుతున్నా ఎవరూ స్పందించడం లేదని చలసాని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బంగారం దొంగలు అరెస్టు

**ఏలూరు**

పశ్చిమగోదావరి జిల్లా బంగారు షాపులు వద్ద రెక్కీ నిర్వహించి, బంగారు ఆభరణాలు చోరీ చేసే ముఠాను పెనుగొండ పోలీసులు పట్టుకున్నారు. ఇటీవల కాలంలో పాలకొల్లు నుండి రాజమండ్రి వెళ్తున్న బస్సులో బంగారు ఆభరణాల వ్యాపారి వద్ద నుండి చోరీకి గురైన 850 గ్రాముల గాను..40 గ్రాముల బంగారం రికవరీ చేసి ముగ్గురు ముఠా సభ్యులు అరెస్ట్ చేశారు. నిందితులు మహారాష్ట్ర సోలాపూర్ జిల్లా లౌల్ గ్రామానికి చెందిన వ్యక్తులుగా గుర్తించామని డిఎస్పి రవి మనోహరా చారి అన్నారు. .త్వరలోనే మిగిలిన ముఠా సభ్యులను అరెస్ట్ చేసి.. మిగిలిన బంగారు ఆభరణాలు, 2 లక్షల నగదు రికవరీ చేస్తామని వెల్లడించారు..ముఠా సభ్యులను పట్టుకోవడంలో కృషి చేసిన పెనుగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, సబ్ ఇన్స్పెక్టర్ రమేష్, పోలీస్ సిబ్బందిని అయన అభినందించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**పెందుర్తి**

భారత రాజ్యాంగ సృష్టికర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అదీప్ రాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పండగల జరుపుకునే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని కులమత బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా చేసుకునే గొప్ప పండగ అదీప్ రాజ్ కొనియాడారు. స్వతంత్ర భారతదేశంలో మనమందరం కలిసికట్టుగా హక్కులను వినియోగించుకుంటున్నామంటే ఆయన రాసిపెట్టిన రాజ్యాంగమే ఉదాహరణ. మనమందరం ఈ స్థాయిలో ఉన్నామంటే దానికి కారణం అంబేద్కర్ పెట్టిన భిక్ష అని అదిప్ అన్నారు.

## పూటకో మాట మాట్లాడే మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్**

ఇటీవల కాంగ్రెస్ కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి నాకు మంచి మిత్రుడని మరో మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ అన్నారు. గాంధీ భవన్ లో అయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. పూటకో మాట మహేశ్వర్ రెడ్డి మాట్లాడతాడు. ప్రజారాజ్యంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే జగన్ ను కలిశారు. నిన్న షోకాజ్ నోటీసుకు స్పందించి ఖర్గేను కలిసి నిర్ణయం తీసుకుంటా అన్నారు. కానీ ఖర్గే ను కలవకుండా బీజేపీలో చేరారు. నిర్మల్ లో కార్యకర్తల సమావేశంలో బీజేపీలోకి వెళ్తున్నానని చెప్పారు. అందుకే షోకాజ్ నోటీసులు ఇచ్చారు. పిసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై బహిరంగంగా విమర్శలు చేశారని అన్నారు.బీజేపీలో ఏ విధానాలు నచ్చి మహేశ్వర్ రెడ్డి ఆ పార్టీలో చేరారు. బీజేపీ పెట్టుబడిదారుల పార్టీ. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న పార్టీ బీజేపీ. బీసీ జనగణన చేయకుండా బీజేపీ బీసీలను మోసం చేస్తుంది. పెట్టుబడిదారి నేతలు మాత్రమే బీజేపీలో చేరుతున్నారని అయన అన్నారు.

## డీజీపీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

**హైదరాబాద్**

డీజీపీ కార్యాలయంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. డీజీపీ అంజనీ కుమార్, , అంబెద్కర్ చిత్రపటానికి పూలమాలలర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీజీ లు మహేష్ భగవత్, సంజయ్ కుమార్ జైన్, విజయ్ కుమార్, షికా గోయల్, సందీప్ శాండిల్య, రాచకొండ సీపీ డి.ఎస్.చౌహాన్, ఐ.జి లు కమలహాసన్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, షా నవాజ్ కాసీమ్, రాష్ట్రంలోని సీ.పి లు, ఎస్.పి లు హాజరయ్యారు.

# చంద్రబాబు టూర్ లో కనిపించని నాని

**విజయవాడ:**



బెజవాడ తెలుగు దేశం పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని చంద్రబాబు టూర్ లో కనిపించలేదు. దీంతో ఆయన వ్యవహర శైలి మరో సారి పార్టీ నేతల్లో చర్చనీయాశంగా మారింది. చంద్రబాబు పర్యటనలో పార్లమెంట్ సభ్యుడు కేశినేని నాని కనిపించకుండా పోయారు. చంద్రబాబు విజయవాడ పర్యటలో ఉండగా ఆయన తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనే ఉండి వేరొక కార్యక్రమానికి హజరు కావటం విశేషం. దీంతో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న నేత చంద్రబాబు వెనుక లేకపోవటంపై పార్టీ నేతల్లో చర్చ మెదలైంది. ఉమ్మడి జిల్లాలో చంద్రబాబు మూడు రోజుల పాటు పర్యటిస్తున్నారు. మూడు నియోజవకర్గాల పరిధిలో మూడు పార్లమెంట్ నియోజకవర్గాల్లో పర్యటన జరుగుతుంది. చంద్రబాబు తొలి రోజు పర్యటనలో భాగంగా విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలో టూర్ స్టార్ట్ అయ్యింది. వాస్తవానికి పార్లమెంట్ సభ్యుడి హోదాలో కేశినేని నాని చంద్రబాబుకు స్వాగతం పలకాల్సి ఉంది. అయినా ఆయన మాత్రం కనిపించలేదు. స్థానిక శాసన సభ్యుడు గద్దె రామ్మోహన్ మాత్రమే, చంద్రబాబుకు స్వాగతం పలికారు. నియోజకవర్గంలో పలువురు నేతలు తెలుగు దేశం పార్టిలో చేరటంతో వారికి చంద్రబాబు కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు.విజయవాడలో పర్యటించిన చంద్రబాబు ముఖ్యమంత్రి జగన్ ను సైకో అంటూ మండిపడ్డారు. ఇంటింటికీ సీఎం జగన్ స్టిక్కర్లు అతికిస్తున్నారని, మన ఇళ్ల మీద సైకో బొమ్మలేంటని చంద్రబాబు ప్రశ్నించారు. వేరే వారి ఇళ్ల గోడల పై రాయాలన్నా, ఎలాంటి కరపత్రాలు, బొమ్మలు అతికించాలన్నా ఇంటి యజమానుల అనుమతి తప్పనిసరగా ఉండాలని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఎవరి అనుమతి తీసుకొని వాలంటీర్లు జగన్ స్టిక్కర్లు ప్రజల ఇళ్ల గోడలపై అతికిస్తున్నారో చెప్పాలన్నారు. ప్రజల సొమ్ము జీతంగా తీసు కుంటున్న వాలంటీర్లు సైకో ముఖ్యమంత్రి కోసం ఎలాపనిచేస్తారా అని నిలదీశారు.జగన్ సమాజానికి పట్టిన క్యాన్సర్ అని, జగన్ బిడ్డ కాదు.. క్యాన్సర్ గడ్డ అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించారు. క్యాన్సర్ మాదిరిగానే, జగన్ కూడా సమాజాన్ని, మరీ ముఖ్యంగా ఆడబిడ్డ ల్ని పట్టిపీడిస్తున్నాడని ఫైర్ అయ్యారు. నిత్యావసర ధరలు .. గ్యాస్ సిలిండర్ ధర పెరిగిందో లేదో ఆడబిడ్డలు చెప్పాన్నారు. నూనె ధర బాగా పెరిగాయని, సలసలకాగే నూనెలో జగన్ ను వేస్తే, అప్పుడే అతనికిబుద్ధి వస్తుందని చంద్రబాబు అన్నారు. మద్యం ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు ఎంతపెరిగాయో అందరికి తెలిసిందేనని అన్నారు. విద్యుత్ ఛార్జీలు ఈనెల నుంచి రూ.5,500 కోట్లు పెంచుతున్నారని చంద్రబాబు మండిపడ్డారు. యూనిట్ కు 50పైసలు పెంచుతున్నారని, ఇదే కదా బాదుడేబాదుడు అంటే అంటూ చంద్రబాబు ఫైర్ అయ్యారు. జగన్ ఇచ్చేది పదిరూపాయలు... గుంజేది వంద రూపాయలన్న విషయాన్ని ప్రజలు గుర్తించారని చెప్పారు. అబద్ధాలతో, మోసాలతో ప్రజల్ని నమ్మిస్తున్న జగన్ ప్రజల నమ్మకం.. భవిష్యత్ కానే కాదని చంద్రబాబు అన్నారు. జగనే రాష్ట్రానికి పట్టిన దరిద్రం, జగన్ ఉంటే రాష్ట్రం అంధకారమేన్నారు. ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటే మనల్నిచూసి భయపడిన వారు, ఇప్పుడు మనల్ని అవహేళన చేస్తూ మాట్లాడుతున్నారని, వారందరికి రాబోయే రోజుల్లో గట్టిగా సమధానం ఇవ్వాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# మరో కొత్త కంపెనీ ప్రారంభిస్తున్న ఆదానీ

**ముంబై :**

భారతదేశంలో రెండో అత్యంత సంపన్న వ్యక్తి అయిన గౌతమ్ అదానీ, వివాదాలు ఎన్ని చుట్టుముట్టినా వెరవడం లేదు. గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న వివాదాల మధ్యే తన వ్యాపార సామ్రాజ్యాన్ని అదానీ గ్రూప్ విస్తరిస్తోంది. ఇందులో భాగంగా, అదానీ గ్రూప్ ఒక కొత్త కంపెనీని ఏర్పాటు చేసింది. ఇది, కొత్త రంగాల్లో వ్యాపారం చేస్తుంది. కోల్ వాషరీ వ్యాపారాన్ని చేపట్టేందుకు ఒక కొత్త, పూర్తి స్థాయి యాజమాన్య అనుబంధ సంస్థను ఏర్పాటు చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు అదానీ ఎంటర్‌ప్రైజెస్ తెలిపింది. కొత్త కంపెనీ పేరు పెల్మా కాలరీస్ లిమిటెడ్ అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు 100 శాతం అనుబంధ సంస్థ ఇది. ఈ నెల 7వ తేదీన కొత్త కంపెనీ ఏర్పాటైంది. రూ. 10 లక్షల ప్రారంభ అధీకృత మూలధనం, రూ. 5 లక్షల పెయిడ్-అప్ షేర్ క్యాపిటల్‌తో పెల్మా కాలరీస్‌ను అదానీ ఎంటర్‌ప్రైజెస్ స్థాపించింది. పెల్మా కాలరీస్ బొగ్గు హ్యాండ్లింగ్ సిస్టమ్స్ సహా కోల్ వాషరీలను నిర్మించడం, నిర్వహించడం వంటి వ్యాపారాన్ని చేస్తుంది. ఈ వ్యాపారానికి అవసరమైన అన్ని సంబంధిత పనులనూ చేపడుతుంది. పెల్మా కాలరీస్ కార్యకలాపాలు త్వరలోనే ప్రారంభం అవుతాయని అదానీ ఎంటర్‌ప్రైజెస్ తెలిపింది.అదానీ గ్రూప్‌నకు ఈ సంవత్సరం బాగా లేదు. సంవత్సరం మొదటి నెలలో, అమెరికన్ షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ వివాదాస్పద నివేదికను విడుదల చేయడంతో అదానీ గ్రూప్ సమస్యలు మొదలయ్యాయి. ఆ నివేదిక తర్వాత, అదానీ గ్రూప్ విలువ పరంగా చాలా నష్టపోవాల్సి వచ్చింది. ఆ తర్వాత, దేశ, విదేశీ మీడియాల్లో ఈ గ్రూప్‌నకు ప్రతికూలంగా వార్తలు వచ్చాయి. దేశీయంగా అదానీ గ్రూపు రాజకీయ ఆరోపణలు ఎదుర్కొంటోంది. హిండెన్‌బర్గ్ వివాదాస్పద నివేదిక మీద దర్యాప్తు కోసం సుప్రీంకోర్టు ఒక కమిటీ ఏర్పాటు చేసింది.సమస్యలన్నీ కలిసి అష్టదిగ్బంధనం చేయడంతో, అదానీ గ్రూప్ తన వ్యూహాన్ని మార్చింది. కొత్త వ్యాపారాల ప్రారంభానికి విరామం ప్రకటించి, ఇప్పటికే నడుస్తున్న వ్యాపారాలను, ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టింది. పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌కు కూడా అదానీ గ్రూప్ విద్యుత్‌ను ఎగుమతి చేయడం ప్రారంభించింది.రాజకీయ ఆరోపణలపైనా అదానీ గ్రూప్ స్పష్టత ఇచ్చింది. డొల్ల కంపెనీల నుంచి రూ. 20,000 కోట్లను అదానీ గ్రూప్ సమీకరించిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తే, 2019 నుంచి వచ్చిన నిధులన్నింటికీ ఆ గ్రూపు లెక్కలు అప్పజెప్పింది. ఈ అన్ని పరిణామాల మధ్య, అదానీ గ్రూప్ షేర్లలో ర్యాలీ తిరిగి వచ్చింది.

# గులాబీ గూటికి జేడీ లక్ష్మీనారాయణ

**హైదరాబాద్ :**

ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టాలనుకుంటున్న భారత్ రాష్ట్ర సమితి విశాఖ స్టీల్ ప్లాంట్ వివాదం ఓ రోడ్ మ్యాప్ ను ఇచ్చినట్లయింది. ఇలా స్టీల్ ప్లాంట్ పై పోరాటం చేయడం.. అలా కేంద్రం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని ప్రకటించడం ఆ పార్టీకి ఊహించని విధంగా ఉపయోగపడింది. ఇలాంటి చాన్స్ దొరికితే చాలు ఎలా అల్లుకుపోవాలో బీఆర్ఎస్ నేతలకు బాగా తెలుసు. అందుకే కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి అలా ప్రకటన చేయగానే ఇలా బీఆర్ఎస్ నేతలు విజయోత్సవాల గురించి మాట్లాడు తున్నారు. అందుకే బీఆర్ఎస్‌కు ఏపీలో ఎంట్రీకి మంచి అవకాశం దొరికిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. టీఆర్ఎస్ ను భారత్ రాష్ట్ర సమితిగా మార్చిన తర్వాత .. సీఎం కేసీఆర్ ఇతర రాష్ట్రాల్లో పార్టీ విస్తరణపై ఆలోచనలకు పదును పెట్టారు. ఇతర రాష్ట్రాల్లో అలా వెళ్లి పార్టీని విస్తరించుకోవచ్చు. కానీ ఏపీలో మాత్రం అది సాధ్యం కాదు. ఎందుకంటే .. ఉమ్మడి ఏపీ విభజనకు కారణం బీఆర్ఎస్. విభజన సమయంలో.. ఉద్యమం సమయంలో ఏపీ విషయంలో చాలా వ్యతిరేక ప్రకటలను బీఆర్ఎస్ నాయకత్వం చేసింది. ఇప్పుడు వాటన్నింటినీ మరుగున పడేలా చేసి.. తాము కూడా ఏపీ అభివృద్ధికి ప్రయత్నిస్తామని నమ్మించగలగాలి. అందు కోసం.. ముందుగా ఓ ప్రయత్నం జరగాలి. అలాంటి ప్రయత్నం స్టీల్ ప్లాంట్ వల్ల జరిగింది. అది అనూహ్యమైన సక్సెస్ అయింది. ఇప్పుడు ఏపీ కోసం బీఆర్ఎస్ ఎలా పని చేస్తుందో వారు వివరించగలిగారు. ఇప్పుడు ఏపీ ప్రజల వద్దకు ధైర్యంగా వెళ్లగమని ఆ పార్టీ నేతలు నమ్మకంతో ఉన్నారు మరో వైపు సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ భారత రాష్ట్ర సమితిలో చేరనున్నారా? ఆ దిశగా ఆయన అడు గులు పడుతున్నాయా? అంటే తాజా పరిణామాల నేపథ్యంలో అవుననే ఓ చర్చ అయితే పొలిటికల్ సర్కిల్‌లో ఊపం దుకొందని తెలుస్తోంది. గా విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్రం వెనక్కి తగ్గింది. ఇది తెలంగాణ సీఎం కేసీఆర్ చేపట్టిన చర్యల వల్లేనంటూ జేడీ లక్ష్మి నారాయణ ట్విట్టర్ వేదికగా గులాబీ బాస్‌కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ బిడ్‌లో పాల్గొనా లంటూ సీఎం కేసీఆర్‌కు ఆయన సూచిం చారు. ఈ నేపథ్యంలో జేడీ లక్ష్మి నారాయణ.. కారు పార్టీలో చేరనున్నారనే కథనాలు అయితే పొలిటికల్ సర్కిల్‌లో తెగ షికారు చేస్తున్నాయి.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో బీఆర్ఎస్ పార్టీని నడిపించేందుకు కాపు సామాజికవర్గాన్ని లక్ష్యంగా చేసుకొని ఆ పార్టీ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే అదే సామాజిక వర్గానికి చెందిన ఐఏఎస్ మాజీ అధికారి తోట చంద్రశేఖర్‌కి ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా నియమించారే కేసీఆర్. ఇక వివి లక్ష్మీనారాయణ సైతం అదే సామాజిక వర్గానికి చెందిన వారు కావడంతో.. ఆయన కూడా బీఆర్ఎస్ పార్టీలో చేరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.అయితే గతంలో ఏపీ బీజేపీ చీఫ్‌గా కన్నా లక్ష్మీనారాయణ ఉన్న సమ యంలో జేడీ లక్ష్మీనారాయణ కమలం పార్టీలో చేరేందుకు ప్రయత్నించారు. కానీ నాటి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలు.. దేశ రాజధాని హస్తినలోని కమలం పార్టీ నేతలపై తీవ్ర ఒత్తిడి తీసుకు వచ్చి.. జేడీ లక్ష్మీనారాయణ చేరికను అడ్డుకున్నారు. కానీ ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో చేరతారని భావిస్తున్న జేడీ లక్ష్మీనారాయణకు... బీఆర్ఎస్ పార్టీ నేతలు స్వాగతం పలుకుతారా? ఓ వేళ.. ఆయనకు స్వాగతం పలికేందుకు వారు సిద్ధంగా ఉన్నా.. ఏపీలోని అధికార జగన్ పార్టీలోని అగ్రనేతలు మళ్లీ రంగంలోకి దిగి టీఆర్ఎస్ పార్టీ అధినేతపై తీవ్ర ఒత్తిడి తీసుకు రావడం ద్వారా జేడీ లక్ష్మీనారాయణ రాకను అడ్డుకుంటారా? అంటే మాత్రం వేచి చూడాల్సిందే అనే అభిప్రాయం అయితే పొలిటికల్ సర్కిల్‌లో వ్యక్తమవుతోంది.

## విశాఖ గీతం వద్ద ఉద్రిక్తత

**విశాఖపట్నం**



విశాఖ గీతం యూనివర్సిటీ దగ్గర ఉద్రిక్తత చోటు చేసుకుంది. గీతంలో 4.8 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీ నం చేసుకునేందుకు ఫెన్సింగ్ వేసేందు కు సిద్ధమయ్యారు అధికారులు. గీతం యూనివర్శిటీ దగ్గర పోలీసులు భారీగా మోహరించారు. యంత్రాలు, కంచె సామగ్రితో గీతంలోకి ఎంటరయ్యారు అధికారులు.వర్సిటీలో కొంత మేర ప్రభుత్వ స్థలంగా గుర్తించినట్లు తెలిపి న రెవెన్యూ అధి కారులు.. తెల్లవారు జామున 2 గంటల సమ యంలో రెవెన్యూ సిబ్బందితో కలిసి పోలీసు బందోబస్తు మధ్య కంచె నిర్మా ణ సామాగ్రితో వర్సిటీలోకి ప్రవే శించా రు. ప్రధాన క్యాంపస్లోని డెంటల్ కాలేజ్ వద్ద కిలోమీటర్ మేర కంచె వేస్తున్నారు. ఈ క్రమంలో... గీతం వర్సిటీకి వెళ్లే అన్ని రోడ్లపై పోలీసులు ఆంక్షలు విధించారు. సుమారు రెండు కిలోమీటర్ల ముందుగానే బారికేడ్లను ఏర్పాటు చేసి ఎవరినీ వెళ్లనివ్వలేదు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత ఏర్పడింది.

## అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

**బద్వేలు**



అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన ఎం వి ఐ శేఖర్ రావు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ఎం వి ఐ అగ్నిమాపకవారోత్సవాలలో శేఖర్ రావు మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఏదైనా అగ్నిప్రమాదం జరిగినప్పుడు భయాందోళన గురికాకుండా వెంటనే 101కు అగ్నిమాపక కార్యాలయానికి ఫోన్ చేసి సమాచారం ఇస్తే వారు వెంటనే ప్రమాదాలను అరికట్టే విధంగా వారు కృషి చేస్తారన్నారు, అనంతరం అగ్ని ప్రమాదాల పట్ల పలువురికి వారు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా నివారించుకోవాలో ప్రమాదాలపై వివరించారు, ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కార్యాలయం ఇంచార్జ్ ఎస్ఐ కె, వెంకటసుబ్బయ్య ఎల్ ఎఫ్ లు నారాయణరెడ్డి,రాజేంద్రకుమార్, డిఓపి సిద్దయ్య, ఎఫ్ఎం గురవయ్య, మల్లికార్జున్రెడ్డి, నాయక్, జిలాని, పుల్లయ్య, బాలయ్య పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**విశాఖపట్నం**

దళితుల ఆశాజ్యోతి,రాజ్యాంగం నిర్మాణ అంభేద్కర్ 132 వ జయంతి సందర్భంగా విశాఖలో పలువురు ఘనంగా నివాళి అర్పించారు.ఎల్ఐసీ బిల్డింగ్ వద్ద ఉన్న అంభేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ విశ్వనాథం, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తో పాటు పలు రాజకీయ నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అని, దేశంలో అన్నీ సామాజిక వర్గాల అభ్యుదయం కోసం తన మేదస్సుతో రాజ్యాంగాన్ని సృష్టించి సమన్యాయం చేశారని అన్నారు.పేద బడుగు బలహీన వర్గాల అభ్యుదయానికి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కృషి ఎనలేనిది అన్నారు. రాజ్యాంగ నిర్మాతగా స్వాతంత్ర భారత దేశ కార్మిక మంత్రిగా పనిచేశారని కార్మిక చట్టాన్ని, వారి హక్కుల కొరకు రాజ్యాంగంలో స్థానం కల్పించారన్నారని చెప్పారు.

## చిన్నారి దొంగ

**హైదరాబాద్**

ఉప్పల్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ చిన్నారి పట్టపగలు భారీ దొంగతనానికి పాల్పడింది ఆ దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదు కావడంతో అవి వైరల్ గా మారింది రామంతపూర్ ఆర్టీసీ కాలనీలో ఉన్న అరుణ్ ఐస్ క్రీమ్ దుకాణానికి మధ్యాహ్నం ఓ మహిళతో(తల్లి కావచ్చు) ఎనిమిది ఏళ్ల లోపు ఉన్న చిన్నారి వచ్చింది.. సదరు మహిళ దుకాణం నిర్వహరాలిని మాటలో పెట్టింది.చిన్నారి మాత్రం అటు ఇటు చూస్తూ దుకాణం లోని క్యాష్ కౌంటర్ వద్దకు వెళ్ళింది. కౌంటర్ లో ఉన్న డబ్బు లను వెంట తెచ్చుకున్న సంచిలో వేసుకుంది.. ఏమి తెలియనట్లు బయటకు వచ్చి మహిళ తో కలిసి వెళ్లిపోయింది. కొద్ది సేపటికి దుకాణ నిర్వాహకుల డబ్బులు కనిపించకపోవడంతో సీసీ కెమెరా లను పరిశీలించారు. అందులో దొంగతనం చేసిన తీరు గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశారు

## కొడాలి నానిపై టీడీపీ నేతల ఆగ్రహం

**విజయవాడ:**

మాజీ మంత్రి, గుడివాడ ఎమ్మెల్యే కొడాలినాని పై తెలుగుదేశం నేతలు మండిపడ్డారు. చంద్రబాబు గుడివాడ పర్యటన విజయవంతం కావడంతో కొడాలినాని కళ్లు బైర్లు కమ్మాయన్నారు మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ. కొడాలి నానికి తన రాజకీయ భవిష్యత్తు ఏంటో అర్థమై.. పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నాడు. గుడివాడకు ఎన్నో మంచి పనులు చేసిన చంద్రబాబు చేసిన ఒక్కే ఒక్క చెడ్డ పని కొడాలినాని కి టిక్కెట్ ఇవ్వటమే. టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. కుటుంబాల మధ్య చిచ్చుపెట్టే రకం కొడాలి నాని. బందరు పోర్టు నవయుగకు ఇచ్చింది వైఎస్ హయాంలో అని కూడా తెలీకుండా కొడాలి నాని మాట్లాడుతున్నాడన్నారు.

# రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ వివాదం

**హైదరాబాద్ :**

వేసవితో పాటు కృష్ణా నదీ జలాలపై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మళ్లీ వివాదం తలెత్తింది. గత ఏడాది ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలతో నీటికి ఏ ఇబ్బంది లేకపోయింది. ఈ ఏడాది వేసవికి ముందే జల జగడాలు మొదలయ్యాయి. తెలంగాణపై ఏపీ ప్రభుత్వం కృష్ణా బోర్డుకు ఫిర్యాదు చేసింది.కృష్ణా జలాల్లో అంగీకరించిన వాటా కంటే తెలంగాణ ప్రభుత్వం 90.36 టీఎంసీల నీటిని వాడుకుందని.. రెండు తెలుగు రాష్ట్రాల నడు ఉన్న ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, సాగర్‌లలో నిల్వ ఉన్న నీళ్లన్నీ తమకే చెందుతాయని కృష్ణా బోర్డుకు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.తాగునీటి అవసరాలు, ఉద్యాన పంటలు, సాగు చేసిన పంటలను రక్షించుకోవడం కోసం సాగర్ కుడి కాలువకు 6, ఎడమ కాలువకు 1 టీఎంసీని విడుదల చేస్తూ తక్షణమే ఉత్తర్వులివ్వాలని కోరింది. ఈ మేరకు కృష్ణా నీటి యాజమాన్య బోర్డు చైర్మన్ శివ్‌నందన్‌కుమార్‌కు రాష్ట్ర జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ లేఖ రాశారు.కృష్ణా నదిలో దిగువ కృష్ణా బేసిన్‌లో ప్రస్తుత నీటి సంవత్సరంలో లభ్యతగా ఉన్న జలాలు 961.07 టీఎంసీలు అని ఏపీ ప్రభుత్వం వివరించింది. ఇందులో అంగీకరించిన మేరకు ఏపీ వాటా 66శాతం జలాలకు 634.30 టీఎంసీలు, (తెలంగాణ వాటాకు 34 శాతంలో 326.77 టీఎంసీలు నీరు దక్కాల్సి ఉందన్నారు.ఏప్రిల్ 12 వరకూ ఆంధ్రప్రదేశ్ అవసరాల కోసం 470.63 టీఎంసీలు, తెలంగాణ 417.13 టీఎంసీల నీటిని వాడుకున్నాయని పేర్కొన్నారు. ఏపీ కోటా కింద ఇంకా 163.67 టీఎంసీల నీటిని వినియోగించుకోవాల్సి ఉందన్నారు. తెలంగాణ సర్కార్ కోటా కంటే ఎక్కువగా 90.36 టీఎంసీలు అధికంగా వాడుకుందని వివరించారు

# సిట్ వర్సెస్ ఈడీ

**హైదరాబాద్ :**

టీఎస్‌పీఎస్సీ పేపర్ లీక్ కేసులో ఎన్ ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ కోర్టును ఆశ్రయించింది. సిట్ తమకు ఎలాంటి సమాచారం ఇవ్వట్లేదని నాంపల్లి కోర్టులో ఈడీ పిటిషన్ దాఖలు చేసింది. ఇప్పటికే కేసు సమాచారం ఇవ్వాలని సిట్‌ను ఈడీ కోరింది. ఇూఎఖీ నమోదు చేసిన తరువాత కేసులో ఆర్థిక లావాదేవీలపై ఈడీ దృష్టి పెట్టింది. కేసులో ప్రధాన నిందితులు రాజశేఖర్, ప్రవీణ్ కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టులో పిటిషన్ వేసింది. ఈడీ దర్యాప్తునకు సిట్ సహకరించక పోవడంతో న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. సిట్ అధికారులు ఈడీ విచారణకు సహకరించకపోవడం వివాదాస్పదం అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే ఈడీ కాన్ఫిడెన్షియల్ రూమ్ కస్టోడీయన్ శంకర్ లక్ష్మి, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ సత్యనారాయణ లను విచారించాలని నిర్ణయించింది. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీక్ కేసులో ఆర్థిక మూలలను వెతికే పనిలో ఈడీ ఉంది. ప్రవీణ్, రాజశేఖర్ స్టేట్‌మెంట్స్ కోసం నాంపల్లి కోర్టులో ఈడీ కస్టడీ కోరనుంది. పబ్లిక్ డొమైన్ ద్వారా ఇప్పటికే వివరాలు సేకరించి, ఇఅఎఖీ నమోదు చేసింది. భారీ మొత్తంలో డబ్బులు చేతులు మారాయని ఈడీ గుర్తించింది. టీఎస్‌పీఎస్‌సీ నిందితుల వద్ద నుంచి సిట్ 7లక్షలు సేకరించింది. 40లక్షలు డబ్బులు చేతులు మారాయని గుర్తించింది.శంకరలక్ష్మి కంప్యూటర్ నుంచే ప్రశ్నపత్రాలు లీక్ కావడంతో, ఆమె పాత్రపై ఈడీ అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులో మొదటిసారిగా బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అసిస్టెంట్ సెక్రటరీ సత్యనారాయణపై కూడా ఈడీ దృష్టి పెట్టింది. బుధవారం, గురువారాల్లో శంకరలక్ష్మి, సత్యనారాయణను విడివిడిగా విచారించే అవకాశం ఉన్నది. సిట్ సేకరించిన వివరాలు, ఫోరెన్సిక్ నివేదికలు, ఈ కేసులో ఇతర విషయాలకు సంబంధించిన వివరాలను కూడా తమకు అప్పగించాలని ఈడీ లేఖ రాసింది. గ్రూప్-1 పరీక్ష పత్రాన్ని ముందుగానే అందుకొని, విదేశాల నుంచి వచ్చి పరీక్ష రాయడం, లక్షల్లో డబ్బులు చేతులు మారాయనే అనుమానంతో ఈడీ ఈ కేసులోకి ఎంట్రీ ఇచ్చింది. టీఎస్‌పీఎస్సీ వ్యవహారంలో ఇప్పటి వరకు 17 మందిని సిట్ అరెస్టు చేసింది. ఇంకా అధికమొత్తంలో డబ్బులు చేతులు మారి ఉంటాయోమోనని ఈడీ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ అంశంపై ఈడీ కార్యాలయానికి వెళ్లి రేవంత్ రెడ్డి ఫిర్యాదు చేశారు. తన వద్ద ఉన్న సమాచా రాన్ని ఈడీ అధికారులకు అందించారు. పేపర్ లీక్ అంశంలో డబ్బులు చేతులు మారాయన్నారు. మనీలాండరింగ్ జరిగిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ విషయమై కేసు నమోదు చేయాలని కోరారు. ఇప్పుడు ఈడీ కేసు నమోదు చేసింది.

# ఘనంగా డా. బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**విశాఖపట్నం**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలను విశాఖపట్నం పోర్టు అధారిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ఆజాదికా అమృత్ మహోత్సవ్ లో భాగంగా అంబేడ్గర్ జయంతిని నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను జారీ చేసింది. ఇందులో భాగంగా కాన్వెంట్ కూడలి వద్ద నున్న అంబెడ్గర్ విగ్రహానికి పూలమాలలు వేసి పోర్టు చైర్మన్, ఉన్నతాధికారులు ఉద్యోగులు, పోర్టు ఎస్సీ ఎస్టీ అధికారులు మరియు ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ టి.కె.రామచంద్రన్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ దేశానికి చేసిన సేవను కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ప్రపంచంలోనీ ఏ రాజ్యాంగం సరి తూగదని కితాబునిచ్చారు. ఈ ఏడాది అంబేడ్గర్ జయంతిని అజాదిగా అమృత్ మహోత్సవ్ లో భాగంగా నిర్వహించడం గర్వంగా ఉంది. అంబెడ్గర్ ఆశయాలను ముందు తరాలకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. అనంతరం పోర్టు పరిపాలనా విభాగంలోని బోర్డ్ రూంలో అంబెడ్గర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి మరో మారు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని పోర్టు ఎస్సీ ఎస్టీ అధికారులు సంక్షేమ సంఘం ఉద్యోగుల సంఘం సంయుక్తంగా నిర్వహించాయి.

# రాజకీయంలో క్రమశిక్షణతో పాటు ఓపిక అంతే అవసరం

**కౌతాళం**



రాజకీయంలో క్రమశిక్షణ ఎంత అవసరమో ఓపిక కూడా అంతే అవసరమని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించాలని అలా పాటించని వ్యక్తులు పార్టీ నుంచి పక్కకు పోవచ్చని సీనియర్ అడ్వకేట్ మరియు బిజెపి నాయకులు పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నబి అధ్యక్షతన ఆధ్వర్యంలో నూతన పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ఎల్లవేళలా సహాసాకారులు అందిస్తుందని మీకు ఏదైనా సమస్యలు కష్టం వచ్చినా పార్టీ కార్యాలయం లో చెప్పుకోవచ్చని నీవెంట మేము ఎల్లప్పుడూ ఉంటామని హామీ ఇచ్చారు. మరియు మాబు ,బిసి శ్రీనివాసులు మాట్లాడుతూ కేంద్రం నుంచి వచ్చిన సంక్షేమ పథకాలు తాము ఇచ్చినట్టుగా ప్రచారం, ఇంటింటికి స్టిక్కర్లు అంటించుకోవడం తప్ప అభివృద్ధి ఒరిగిందేమీ లేదని జగన్మోహన్ రెడ్డిని దుయ్యబడ్డారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాముడు, మౌల, నాగప్ప ,మరియు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్ గిరి నుంచి కిరణ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్ :**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బీజేపీలో చేరడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉంటుందనే అంశంపై జోరుగా చర్చ జరుగుతోంది. సమైక్యవాదిగా పేరు ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణలో ఏ మేరకు పార్టీకి ఉపయోగపడతారనే టాక్ వినిపించింది. కానీ తాజా పరిణామాల వెనుక కిరణ్ కుమార్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారనే ప్రచారం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. తాజాగా గురువారం కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పిన మాజీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే ఈ ఎపిసోడ్ వెనుక కిరణ్ కుమార్ రెడ్డి మాస్టర్ స్కెచ్ ఉందనే విమర్శలు స్వయంగా టీ కాంగ్రెస్ నేతల నుంచి రావడం హాట్ టాపిక్ అవుతోంది. కిరణ్ కుమార్ రెడ్డి వల్ల కాంగ్రెస్ పార్టీకి భారీ నష్టం జరిగిందని కాంగ్రెస్ సీనియర్ నేత కోందడ రెడ్డి ఆరోపించారు. సీఎం పదవి ఇస్తే పార్టీ?కే నష్టం చేశాడని ధ్వజమెత్తారు.మహేశ్వర్ రెడ్డి బీజేపీలో చేరిక వెనుక కూడా కిరణ్ కుమార్ రెడ్డినే ఉన్నారని ఆరోపించారు. టీ-కాంగ్రెస్ నుంచి బీజేపీకి ఎవరు వెళ్లినా దానికి కిరణ్ కుమార్ రెడ్డే కారణం అన్నారు. పార్టీలో ఉంటూ కాంగ్రెస్‌ను నష్టపరిచిందే కాకుండా ఇప్పుడు బీజేపీలో చేరిన తర్వాత కూడా కిరణ్ కుమార్ రెడ్డి కాంగ్రెస్‌ను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. రెండు రాష్ట్రాల్లో పార్టీకి ఇప్పటికే నష్టం చేసిన కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని చూడటం మంచిది కాదని అన్నారు. అయితే టీకాంగ్రెస్ నేతలు చేస్తున్నా తాజా వాదన ఆసక్తిగా మారింది. దీంతో కిరణ్ కుమార్ రెడ్డి ఏపీలో కంటే తెలంగాణలోనే ఎక్కువ యాక్టివ్ కాబోతున్నారా అనేది చర్చనీయాశం అవుతోందిఇటీవలే కాషాయగూటికి చేరిన కిరణ్ కుమార్ రెడ్డి పార్టీలో పోషించబోయే రోల్‌పై రకరకాల వాదనలు తెరపైకి వస్తున్నాయి. ఈ క్రమంలో ఓ వాదన బలంగా వినిపిస్తోంది. కిరణ్ కుమార్ రెడ్డిని మల్కాజ్ గిరి లోక్ సభ స్థానం నుంచి బరిలో దింపాలని బీజేపీ యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నియోజకవర్గంలో ఆంధ్రా ఓటర్లు అధిక సంఖ్యలో ఉన్నారు. సమైక్యవాదిగా ముద్ర పడిన కిరణ్ కుమార్‌ను బరిలోకి దింపడం వల్ల బీజేపీ అనుకూల ఓట్లతో పాటు ఆంధ్రా సెటిలర్ల ఓట్లను తమ వైపు తిప్పుకునే అవకాశం ఉంటుందని కమలం పెద్దలు భావిస్తున్నట్లు టాక్. అయితే కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ ఎన్నికల బరిలో నిలిస్తే అది మళ్లీ ఆంధ్రా వర్సెస్ తెలంగాణ ఫైట్‌గా మారి అంతిమంగా బీఆర్ఎస్‌కు కలిసి వస్తుందనే ప్రచారమూ జరుగుతోంది. దీంతో తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి రోల్ ఎలా ఉండబోతోందనేది భవిష్యత్తులో మరింత క్లారిటీ వచ్చే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## ఏలేటీ బాటలో మరికొంతమంది

ఎన్నికల ఏడాదిలో తెలంగాణల కాంగ్రెస్‌లో మరోసారి ముసలం ముదిరింది. ఆ పార్టీ సీనియర్ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి బీజేపీలో చేరారు. అయితే ఏలేటి రాజీనామాతో మరోసారి పార్టీలో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కార్నర్‌గా మారారు. రేవంత్ రెడ్డికి మహేశ్వర్ రెడ్డికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా వ్యవహారం ఉందని ఎకతాటిపైకి రావడం ఈ ఇద్దరికీ సాధ్యం కాలేదనేది పార్టీలో జరుగుతున్న చర్చ. గతంలో పాదయాత్రల విషయంలోనూ తలో దారిలో పయనించడం దుమారం రేపింది. ఈ వ్యవహారంలో కొత్త ఇన్‌ఛార్జి మాణిక్ రావు థాక్రే కలగజేసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఇంతలో ఏలేటి మహేశ్వర్ రెడ్డిపై సోషల్ మీడియాలో కథనాలు రావడం, వాటిపై పార్టీ షో కాజ్ నోటీసులు ఇవ్వడం చకచక జరిగిపోయాయి. దీంతో మనస్థాపం చెందిన మహేశ్వర్ రెడ్డి బీజేపీ గూటికి చేరారు.ఇదిలా ఉంటే మహేశ్వర్ రెడ్డి దారిలో మరి కొంతమంది సీనియర్లు పయణిస్తారా అనే చర్చ తెరపైకి వస్తోంది. రేవంత్ రెడ్డిని మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న సీనియర్లు ఇటీవల కాలంలో సైలెంట్ అయ్యారు. పీసీసీ కమిటీల నియామకం సమయంలో తమ అసంతృప్తిని వెళ్లగక్కిన నేతలలో అనేక మంది ప్రస్తుతం పెద్దగా రియాక్ట్ కావడం లేదు. ముఖ్యంగా సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిలతో పాటు మరి కొంతమంది నేతలు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. వీరిలో మరి కొందరు రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేస్తే కూడా కనీసం రియాక్ట్ కూడా కాలేదని ప్రత్యర్థి పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే వీరి మౌనం వెనుక రేవంత్ రెడ్డిపై అసంతృప్తినే అసలు కారణం అనే చర్చ జరుగుతున్నది.రేవంత్ రెడ్డి తీరు పట్ల అసంతృప్తితో ఉన్నావాళ్లు ఏలేటి బాటలోనే వెళ్తారా అనే చర్చ తెరపైకి వస్తోంది. ఒకవేళ కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పే ఆలోచన ఉంటే ఎవరెవరు కండువా మార్చబోతున్నారనే చర్చ పార్టీ వర్గాల్లో జోరుగా జరుగుతోందట. వీరిలో అనేక మంది ప్రసుతానికి పార్టీలో కొనసాగినా ఎన్నికల నాటికి ఇతర పార్టీలో చేరడం ఖాయం అనే ఊహాగాలు కూడా వినిపిస్తున్నాయి. మరో వైపు బీఆర్ఎస్ నుంచి బహిష్కరించబడిన పొంగులేటి, జూపల్లిలు కాంగ్రెస్ వైపు వెళ్లకుండా బీజేపీ నేతలు పక్కా ప్రణాళిక రచిస్తున్నారు. ఇప్పటికే వారితో సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో మరింత ఆసక్తిని రేపుతున్నాయి.

# అనధికార లే ఔట్లు... అధికార అనుమతులు

**ఖమ్మం :**

వైరా విద్యుత్ శాఖ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఓ రియల్ ఎస్టేట్ వెంచర్‌కు విద్యుత్ లైన్ మంజూరు చేసిన్నట్లు విమర్శలు వస్తున్నాయి. 2018 వ సంవత్సరంలో గ్రామపంచాయతీ అనుమతి ఉన్న రియల్ ఎస్టేట్ వెంచర్‌కు 5 సంవత్సరాలు గడిచిన తర్వాత మున్సిపాలిటీ నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్తు లైన్ మంజూరు చేయడం వెనుక లక్షలాది రూపాయలు చేతులు మారినట్లు తెలుస్తుంది.వైరా విద్యుత్ శాఖలోని ఓ అధికారి ముడుపుల జాతర కి నిబంధనలను పాతర వేశారని ఆ శాఖలోని సిబ్బంది చర్చించుకోవడం విశేషం. 2018 సంవత్సరంలోనే ఈ రియల్ ఎస్టేట్ వెంచర్‌లో నిర్మాణం చేపట్టిన ఓ ఇంటికి నిబంధనలకు విరుద్ధంగా 250 మీటర్ల పైగా సర్వీస్ వైరుతో కేటగిరి 2 విద్యుత్ మీటర్ మంజూరు చేయడం విశేషం.వైరాలో అంతర్భాగంగా ఉన్న బ్రాహ్మణపల్లి లో 203/ఏ /1, 203/సి సర్వే నెంబర్ లో ఉన్న సుమారు 5 ఎకరాల్లో 2018 సంవత్సరంలో వైరా పట్టణం సోమవారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నప్పుడు ఆజాద్ వెంచర్‌ను వేశారు. అయితే 2018 ఆగస్టు 2వ తేదీన వైరా ను మున్సిపాలిటీ గా ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసింది. నిబంధనల ప్రకారం వెంచర్ ఏర్పాటు చేసిన వెంటనే విద్యుత్ లైన్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.ఐదేళ్ల తర్వాత యజమాని చేసిన దరఖాస్తు తో కరెంట్ లైన్ ప్రతిపాదనలు స్థానిక అధికారులు తయారు చేయగా.. ఉన్నతాధికారులు ఆ ప్రతిపాదన ఆమోదించారు. అయితే ప్రస్తుతం విద్యుత్ లైన్ మంజూరు చేయాలంటే తప్పనిసరిగా వెంచర్‌కు డీటీసీపీ అనుమతి ఉండాలి. కానీ, అధికారుల నిబంధనలకు విరుద్ధంగా పాత పంచాయతీ అనుమతులతోనే విద్యుత్ లైన్లు మంజూరు చేయడం విమర్శలకు తావిస్తోంది మూడు సంవత్సరాలుగా ఇక్కడ పనిచేస్తున్న ఓ అధికారి అన్నీ తానై విద్యుత్తు లైన్ మంజూరు చేయించారనే ఆరోపణలు బలంగా వినవస్తున్నాయి. ఈ వ్యవహారంలో లక్షలాది రూపాయలు చేతులు మారాయని బహిరంగంగానే ప్రచారం జరుగుతుంది. 2022 మార్చి నెలలో సదరు రియల్ వ్యాపారి దరఖాస్తుతో విద్యుత్తు లైన్ కోసం ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపగా ఆ ప్రతిపాదన తిరస్కరించారుమరలా గత మార్చి నెలలో ఓ అధికారి 25 కే.వి ట్రాన్స్‌ఫారమ్ 55 స్తంభాలతో పాటు ఇతర విద్యుత్ సామాగ్రికి ప్రతిపాదనను పంపగా.. 30వ తేదీన విద్యుత్తు లైన్ కి ఉన్నతాధికారులు అనుమతులు ఇచ్చారు. 2018 లో నిబంధనలకు విరుద్ధంగా సుమారు 250 మీటర్ల దూరం సర్వీస్ వైరు ఏర్పాటు చేసి, ఇచ్చిన మీటర్ కలెక్షన్ ఆధారంగా ఈ విద్యుత్ లైన్ అనుమతులు ఇవ్వడం విద్యుత్ శాఖను అబాసు పాలు చేస్తుంది. ఈ విషయం బహిర్గతం కావడంతో ఈ వ్యవహారంలో అన్ని తానే వ్యవహరించిన అధికారి విద్యుత్ లైన్ మంజూరు విషయం బయటకు ఎలా వచ్చిందని తన కింది సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేయడం విశేషం. ఇప్పటికైనా ఎన్పీడీసీఎల్ సీఎండీ తో పాటు, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చేందుకు ప్రతిపాదనలను పంపిన అధికారుల పై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతితో వేసిన వెంచర్‌కు మున్సిపాలిటీలో ఎప్పుడైనా విద్యుత్ లైన్ మంజూరు చేయవచ్చని స్పష్టం చేశారు. వైరా ఏడి రామకృష్ణ ను వివరణ కోరగా గ్రామపంచాయతీ సమయంలో ఆ వెంచర్‌కు మంజూరు చేసిన ఓ విద్యుత్ మీటర్ ఆధారంగా ప్రతిపాదనలు తయారు చేసి పంపామని స్పష్టం చేశారు. ఆ విద్యుత్ మీటర్ నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేసిందే కదా అని ప్రశ్నించగా అది తన పరిధి కాదని అప్పట్లో మీటర్ మంజూరు చేసిన సిబ్బందిని, అధికారుల వివరణ తీసుకోవాలని ఉచిత సలహా ఇచ్చారు.

# దేశం మరువలేని నేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్

**బద్వేలు**




దేశం ఎప్పటికీ మరువలేని మరుపురాని నేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా అన్నారు అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయనకు ఘన నివాళులు అర్పించారు స్థానిక నెల్లూరు రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ 14-4-1893. లో జన్మించాడు. అంబేద్కర్ 197 మెట్రిక్ పరీక్ష పాసయ్యాడు. అప్పుడే అంబేద్కర్ కు రుమాబాయితో వివాహం జరిగింది. 1916లో లండన్ వెళ్లి ఆర్థిక రాజకీయ న్యాయ శాస్త్రాలు చదివి, బారిష్టరై 1918లో ఫీడన్ హోమ్ కళాశాలలో ప్రొఫెసర్ అయ్యాడు. భారత రాజ్యాంగ నిర్మాతగా పేరుగాంచిన అంబేద్కర్, భారతమాత కన్నబిడ్డలలో సుప్రసిద్ధుడు. అంబేద్కర్ నిరుపేద కుటుంబంలో పుట్టి, తన ప్రజ్ఞ వైభవాలతో అత్యుత్తమ స్థానాన్ని అలంకరించిన మహా మనిషి. గొప్ప మానవతావాది. మహోన్నత విద్యావేత్త. మేధావి. తాత్వికుడు. గొప్ప దేశభక్తుడు. ప్రపంచ రాజ్యాంగ చరిత్రలన్నింటినీ అవలోకించి భారతదేశమునకు అత్యుత్తమంగా రాజ్యాంగ చరిత్రను రచించిన మహనీయుడు. దేశంలో అణగారిన షెడ్యూల్డ్ కేస్ట్, ట్రైబుల్హక్కుల పోరాటంలో ముందుండి, వారి హక్కులకు భద్రత కల్పించిన విశిష్ట వ్యక్తి. ఈ యొక్క మహనీయుడు స్వతంత్ర భారతదేశనికి మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశాడు.×ఈరోజు రాజ్యాంగ రూపకర్త భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా బద్వేల్ లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో,మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి ,మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డి ,బద్వేల్ మున్సిపాలిటీ కన్వీనర్ యద్ధారెడ్డి ,బద్వేల్ అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు , పంచాయతీరాజ్ ఈ ఈ నాగరాజు గారు,వెంకటేశ్వర్లు ,నారాయణ ,కౌన్సిలర్లు, మహిళలు పాల్గొని మహనీయుడికి ఘన నివాళులు అర్పించారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

## నష్టపరిహారం ఇవ్వలేదని టవరెక్కాడు

**రాచకొండ**

వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని చింతలకుంట రేడియో స్టేషన్ టవర్ ఎక్కి నర్సింగ్ రావు అనే వ్యక్తి హల్చల్ చేసాడు. గత కొంతకాలం క్రితం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని లింగోజిగూడ డివిజన్ లో వరదలు వచ్చి ఇద్దరు మృతి చెందినప్పటికీ ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వకపోవడం,దళిత బంధు,నిరుపేదలకు కనీసం డబల్ బెడ్ రూములు ఇవ్వడం లేదంట టవర్ ఎక్కాడు. తనకు హామీ ఇచ్చే అంతవరకు పైనే ఉంటానని హామీ ఇవ్వకపోతే దూకేస్తానంటూ బెదిరించాడు.

## నాసిరకం ఐస్ క్రీమ్ గోదాం పై దాడులు

**చందానగర్**

చందానగర్ లోని ఐస్ క్రీమ్ తయారు చేస్తున్న గోదాం పై ఎస్ఓటి దాడులు జరిపింది. ఎలాంటి అనుమతులు లేకుండా ఐస్ క్రీములు తయారు చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాసిరకమైన ముడి సరుకు ఉపయోగించి ఐస్ క్రీములు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. బ్రాండెడ్ కంపెనీల లేబుళ్లు వేసి మార్కెట్లో ఐస్ క్రీములు విక్రయిస్తున్నారు. శ్రీనివాస్ రెడ్డి గోదాములో పది లక్షల రూపాయల విలువచేసే ముడి పదార్థాలు, సరుకులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు గత ఐదేళ్లుగా గుర్తుగా ఐస్ క్రీమ్ దందా నిర్వహిస్తున్నాడు.

## భార్యను హత్య చేసిన భర్త

**రంగారెడ్డి**



బండరాయితో మోది పరిగేడుతుంటే కత్తితో భార్యను భర్త దారుణంగా పొడిచి చంపిన వైనమిది. ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ క్యాస్ట్రో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లగండ్ల. నివాసముంటున్న తాండూరుకు చెందిన అంబిక(27) నరేందర్ లు భార్య భర్తలు. అంబిక శ్వాస బొటిక్ షాపులో పనిచేస్తుంది. శుక్రవారం ఉదయం 11.40 సమయంలో షాప్ లో పనిచేస్తున్న సమయంలో అంబిక వద్దకు తన భర్త నరేందర్ వచ్చి బండరాయితో తలపై మోదాడు. ఈ క్రమంలో తేరుకున్న అంబిక తప్పించుకునేందుకు పరిగెత్తడంతో వెంటపడి చాకుతో దారుణంగా హత్య చేశాడు. కాగా ఏడాది కాలంగా భార్య, భర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే హత్య చేసినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తు లో తేలింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు.చేస్తున్నారు.

## టవర్ దిగిన నిరసనకారుడు

**రాచకొండ**

సీఎం కేసీఆర్ మొదటి నుండి దళితులకు ఇచ్చిన హామీలతో పాటు ఇండ్ల నిర్మాణం కోసం 3లక్షలు ఇస్తానన్న హామీలు పరిష్కరించాల డిమాండ్ చేస్తూ ఎల్బీనగర్ చింతలకుంటలోని రేడియో స్టేషన్ టవర్ ఎక్కిన నర్సింగ్ రావు ఎట్టకేలకు కిందకు దిగాడు. లింగోజిగూడ డివిజన్ లో పథకాలు అందజేయాలని డిమాండ్ తో నర్సింగ్ రావు టవర్ ఎక్కాడు. ఆయన డిమాండ్లపై ఆర్డీఓ సూరజ్ కుమార్ హామీ ఇవ్వడంతో కిందకు దిగాడు. 8 గంటల పాటు టవర్ మీదనే ఉన్న బాధితున్ని ఆర్.డి. ఓ హామీ తో ఫైర్ సిబ్బంది సహాయంతో అధికారులు కిందకు దించారు.

## అగ్నిమాపక సిబ్బంది సేవలు ఎనలేనివి

**హైదరాబాద్**

బేగంపేట లోని అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అమరులకు నివాళులు అర్పించారు. మంత్రి మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణలో అగ్నిమాపక సిబ్బంది సేవలు ఎనలేనివి. అగ్నిప్రమాదాల నివారణకు అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. వారోత్సవాలలో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు..

## అంబేద్కర్ ఆశయాలను అందరూ కొనసాగించాలి

**నిర్మల్**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్లోని మినీ ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, కలెక్టర్ వరుణ్ రెడ్డిలు పూలమాలలు వేసి పంచశీల జెండాను ఆవిష్కరించారు. అనంతరం జై భీమ్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కుల వ్యవస్థలో అంటరానితనాన్ని నిర్మిలించేందుకు అంబేద్కర్ ఎంతగానో కృషి చేశారని గుర్తు చేశారు. కేవలం చదువుతూనే అన్ని రంగాల్లో ముందుండగలుగుతామని ఆలోచించిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, దళిత సంఘాల నేతలు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# చంద్రబాబుకి మాజీ మంత్రి కొడాలి నాని సవాల్

**గుడివాడ**



టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే కొడాలి నాని సవాల్ విసిరారు. గుడివాడలో పేదలకు ఇళ్ల కోసం ఒక్క ఎకరం చంద్ర బాబు కొన్నారా. చంద్రబాబు ఒక్క ఎకరం కొన్నా రాజకీయాలు వదిలేస్తానని అన్నారు.
చంద్రబాబు ఓ 420. అంబేద్కర్ జయంతి రోజున చంద్రబాబు లాంటి వ్యక్తి గురించి మాట్లాడటం సరికాదు. 1999లో చంద్రబాబు సీఎం గా వచ్చి ఇక్కడ పోటీ చేయాలని చెబితే అభ్యర్థి ఓడి పోయారు. దేవుడి దయవల్ల 2004, 2009లో నన్ను గెలిపించాలి అని చంద్రబాబు అనలేదు కాబట్టి నేను గెలిచానని అన్నారు.
2014లోరావి, 2019లో అవినాష్ ను గెలిపించాలని కోరితే ఓడించారు. చంద్ర బాబు జిత్తుల మారి నక్క. చంద్ర బాబు గుడివాడ కు చేసింది ఏమీ లేదు. 14 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు గుడివాడ కు ఏం చేశారని నిలదీసారు.
కేంద్రంలో ఉన్న ప్రభుత్వాలకు మద్దతు పలికిన చంద్రబాబు ఎందుకు ఇక్కడ ఫ్లై ఓవర్లు కట్టలేదో చెప్పాలి. గుడివాడ ఎన్టీఆర్ పుట్టిన గడ్డ అని చంద్రబాబు ఇపుడు దొంగ ప్రేమ ఒలక పోస్తున్నారు. గుడివాడ నియోజక వర్గంలో ఫ్లై ఓవర్లు, రోడ్లు, పేదలకు ఇళ్లను కడుతూ అభివృద్ధి చేస్తున్నాం. నిమ్మకూరు వెళ్తే చంద్రబాబు ఉండటానికి ఎవరూ ఇల్లు కూడా ఇవ్వలేదు. అందుకే బస్సులో చంద్ర బాబు పడుకున్నాడు. పెళ్ళైన 42 ఏళ్లకు అత్తగారు ఇంటికి వెళ్ళి పడుకున్న చంద్ర బాబుకు సిగ్గు ఉందా అని అన్నారు.
నిమ్మకూరు లో ఎన్టీఆర్ దంపతుల విగ్రహాలను కట్టించింది నేను, జూనియర్ ఎన్టీఆర్. 60 లక్షలు పెట్టి 2003లో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు చేశాం. నిమ్మకూరు పై ప్రేమ ఉన్నది పెద్ద ఎన్టీఆర్, హరికృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ మాత్రమే. నిమ్మకూరులో జూనియర్ ఎన్టీఆర్ కు తప్ప ఎవరికీ ఆస్తులు లేవని అయన అన్నారు.

# జనసేన వర్సెస్ పరకాల ప్రభాకర్

**హైదరాబాద్ :**

సోషల్ మీడియాలో పరకాల ప్రభాకర్ పోస్టులు చూసిన వారంతా ఆశ్చర్యపోతున్నారు. ఇంతకీ ఆ పోస్టులు ఆయనే పెడుతున్నారా లేకుంటే అకౌంట్ హ్యాక్ అయిందా అనే అనుమానం చాలా మందికి వచ్చింది. దీనిపై క్లారిటీ ఇచ్చిన ఆయన స్పృహలో ఉండి తానే ఆ పోస్టులు పెడుతున్నట్టు చెప్పుకున్నారు కూడా. దీంతో అసలు వివాదం ఎక్కడ మొదలైందని చాలా మంది నెటిజన్లు తీగ లాగడం మొదలు పెట్టారు. పరకాల ప్రభాకర్... తెలుగు రాజకీయాలు ఫాలో అయ్యేవారికి బాగా తెలిసిన వ్యక్తే. విద్యాధికుడిగా పేరున్న పరకాల ఈటీవీలో చర్చా గోష్టి నిర్వహించేవారు. అక్కడి నుంచి సడెన్‌గా రాజకీయ ప్రవేశం చేశారు. ప్రజారాజ్యంలో చేరి రాజకీయంగా తన ఫేట్‌ను పరీక్షించుకున్నారు. అక్కడ ఇమడ లేక బయటకు వచ్చేశారు. 2014లో టీడీపీకి దగ్గరై ప్రభుత్వ సలహాదారుగా కీలక పాత్రనే పోషించారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఎలాంటి సందర్భంలోనూ తొణకని.. మాట జారని వ్యక్తిగా కనపడే పరకాల ప్రభాకర్ సోషల్ మీడియాలో బీభత్సకాండ సృష్టిస్తున్నారు. గత కొన్ని రోజులుగా పెడుతున్న పోస్టులు ఆయన అభిమానులనే కాదు సామాన్య జనాన్ని కూడా షాక్‌కు గురి చేస్తున్నాయి. బూతులతో రెచ్చిపోతున్న ఆయన పోస్టుల వెనుకున్న వివాదంపై అందరి ఫోకస్ ఉంది. ముఖ్యంగా జనసేన అభిమానులకు ఆయనకు మధ్య పెద్ద వార్ జరుగుతోంది. సోషల్ మీడియాలో రెండు వర్గాలు పోటాపోటీ బూతుల యుద్ధం నడుస్తోంది. గత 4 రోజులుగా సాగిన బూతుల వార్‌కు తాత్కాలికంగా విరామం ఇస్తున్నట్టు పరకాల ప్రభాకర్ పోస్ట్ చేశారు. 2021 డిసెంబర్ 10 న పరకాల ప్రభాకర్ ఉస్మానియా యూనివెర్సిటీలో జరిగిన ౨ఇఆలీ టాక్‌లో తన ఆన్లైన్ ప్రసంగం యూట్యూబ్ లింక్‌ను ట్విట్టర్‌లో షేర్ చేశారు. 5 రోజుల క్రితం రాజేష్ చిరు007 అనే నెటిజెన్ " డబ్బులకు అమ్ముడు పోయి ఉన్న పార్టీపై ఫేక్ ఆరోపణలు చేసే వాళ్ళు కూడా ౨ఇఆలీ టాక్‌లో ప్రసంగించడం ఏంటి" అంటూ పరకాల ను ఉద్దేశించి రిప్లై ఇవ్వడంతో వివాదం మొదలైంది. ఆ నెటిజన్ యాక్షన్‌కు పరకాల చాలా వల్గర్‌గా రియాక్ట్ అయ్యారు. విపరీతమైన బూతు పదజాలంతో సమాధానం ఇచ్చారు. ఇది చూసిన చాలా మంది షాక్‌కు గురయ్యారు. ఎప్పుడూ మర్యాదతో తప్పని మాట తీరుతో ప్రవర్తించే పరకాల నుంచి ఇలాంటి భాష ఊహించ లేదు. అందుకే పరకాల ట్విట్టర్ అకౌంట్ హ్యాక్ అయిందేమో అనుకున్నారు. చాలా మందికి పరకాలకు పర్సనల్‌గా కూడా మెసేజ్‌లు పెట్టారు. అకౌంట్ హ్యాక్ అయిందా అని ప్రశ్నిస్తున్న వారికి సమాధానంగా మరో పోస్టు పెట్టారు పరకాల. తన అకౌంట్ హ్యాక్‌కు గురి కాలేదని పరకాల పోస్ట్ ప్రత్యక్షమైంది. పూర్తి స్పృహతోనే పోస్టులు పెడుతున్నట్టు చెప్పుకొచ్చారు. తనను బూతులు తిడుతున్న వారితో మర్యాదగా మాట్లడటం మానేశానంటూ చెప్పుకొచ్చారు. వారు ఏ భాషలో మాట్లాడితే తాను అదే భాషలో రిప్లై ఇస్తానని కూడా వార్నింగ్ ఇచ్చారు. పరకాల రిప్లైకి జనసేన అభిమానులుగా చెప్పుకుంటున్న వారు రెచ్చిపోయారు. ఒక్కసారిగా పరకాలపై సోషల్ మీడియాలో బూతులతో దండెత్తారు. వారికి ఏమాత్రం తగ్గకుండా పరకాల ప్రభాకర్ కూడా కౌంటర్లు ఇస్తూ వచ్చారు. 5 రోజులపాటు సోషల్ మీడియాలో జరిగిన ఈ వార్ చివరికి సద్దుమణిగింది. పనీ పాట లేకుండా తనపై బూతులతో విరుచుకు పడ్డ వారంతా తన ఎదురు దాడితో తోక ముడిచారనీ ఇంతటితో ఈ గొడవను ముగిస్తున్నానని చెప్పుచొక్కారు పరకార. వారు గనుక మళ్ళీ తలెత్తితే తాను మరింత పదునైన పదజాలంతో విరుచుకుపడతానంటూ వార్ణింగ్ ఇస్తూ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టారు. పరకాలను అనేక పాత్రల్లో చూసిన జనాలు ఆయన ట్విట్టర్‌లో వాడిన భాష పెట్టిన పోస్టులు చూసి షాక్ తిన్నారు.

# రాష్ట్ర జాతరగా గంగమ్మ జాతర

**తిరుపతి:**

తిరుపతి గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించింది వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం.. తిరుపతి శ్రీతాతయ్యగుంట గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ నిర్ణయం తీసుకుంది.. ఇక నుంచి గంగమ్మ జాతరను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.. గత ఏడాది ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి విజ్ఞప్తి మేరకు గంగమ్మ ఆలయాన్ని సందర్శించి.. అమ్మ వారిని దర్శించుకున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్.. ఈ సంద ర్భంగా గంగమ్మ పండుగను రాష్ట్ర పండు గగా గుర్తించాలని కోరారు ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి.. ఇక, ఇప్పుడు దీనిపై నిర్ణయం తీసుకున్న సర్కార్.. గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా పేర్కొంది.. సీఎం జగన్ తీసుకున్న ఈ నిర్ణయంతో గంగమ్మ జాతర అత్యంత వైభవం జరుపనున్నట్లు ప్రకటించారు ఎమ్మెల్యే భూమన.తిరుపతిలో వారం రోజులపాటు శ్రీ తాతయ్యగుంట గంగమ్మ జాతర నిర్వహిస్తుంటారు.. ఈ గంగమ్మ జాతరను వారం రోజులు వివిధ రకాల వేషదారణలను ధరించి అమ్మవారిని దర్శించుకుంటారు భక్తులు? ఈ జాతర జరిగినన్ని రోజులు అమ్మ వారిని తిట్లు తిడుతుంటారు అదేంటని ఇక్కడి ప్రజలను అడిగితే అమ్మ వారికి అలా తిట్టడం అంటెనే ఇష్టమని చెబుతుంటారు. అలా వారం రోజులు రోజు ఒక్కో వేషం వేస్తూ అమ్మ వారిని కొలవడం అనవాయితీ. ఈ వారం రోజులు తలపై వేయికళ్ల దుత్తలు పెట్టుకుని, శరీరానికి వేపాకును వస్త్రాలుగా ధరించి అడు గడుగునా పోర్లు దండాలు పెడుతూ, చిత్ర విచిత్ర వేషధారణలతో, డప్పుల దరువులతో, పంబాల వాయిద్యాలతో, సప్తసరాల నృత్యాల నడుమ అద్యంతం వైభవంగా తిరుపతి గంగమ్మ వారిని దర్శించు కుంటారు భక్తులు. అలా చేస్తే కొలిచిన వారికి కొలిచినన్ని వరాలనిస్తుందని భక్తుల నమ్మకం.. ఇక, అమ్మ వారిని వరాల తల్లి గంగమ్మ అని, విశ్వరూప మాత అని కొలుస్తుంటారు భక్తులు..ఇక, గంగమ్మ జాతరను తెలంగాణ రాష్ట్ర పండుగగా చెప్పుకునే బోనాలు, బతుకమ్మ, సమ్మక్క సారలమ్మ జాతరలతో పోలుస్తుంటారు.. ఇప్పుడు ఏపీ ప్రభుత్వం కూడా గంగమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తించింది.. వారం రోజుల పాటు జరిగే జాతరలో నాలుగో రోజున గంగమ్మ అన్నయ్య అయిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వద్ద నుండి గంగమ్మకు సారె తిసుకురావడం అనవాయితీగా వస్తుంది. జాతర నాలుగో రోజున శ్రీవారి ప్రతినిధులుగా అది .కారులు, అర్చకులు కలిసి పసుపు కుంకుమ గంప, చేట తదితర మంగళ ద్రవ్యాలను మేళతాళాలతో తీసుకొచ్చి పుట్టింటి సారెగా అందజేస్తారు. పూర్వం తిరుమల వచ్చే భక్తులు ముందుగా గంగమ్మను పూజించిన తర్వాతే స్వామి వారి దర్శనానికి వెళ్లేవారట. ఇప్పటికీ అదే తరహాలో గంగమ్మ తల్లిని దర్శించుకున్నాకే శ్రీవారి దర్శనం చేసుకునే భక్తులు కూడా ఉన్నారు..ఈ జాతరకు ఎందుకంత ప్రాధాన్యత? అసలు గంగమ్మ ఎవరు? ఆమెకు భక్తులు ఎందుకు కొలుస్తారనే విషయాల్లోకి వెళ్తే.. రాజుల కాలంలో పాలెగాళ్లు తిరుపతిని పరిపాలించే వారు. ఆ రోజుల్లో ఒక పాలెగాడు తన రాజ్యంపై అధిక పెత్తనం చెలాయించే వాడు. ప్రజలు రాజు మాట జవధాటకుండా భయాందోళనకు గురిచేసేవాడు.. అంతేకాదు.. ఆ ప్రాంతంలోని అందమైన యువతులను చెరపట్టేవాడు.. ఎవరైనా పెళ్లి చేసుకున్నారంటే.. ఆ నవ వధువును ముందుగా పాలెగాడి దగ్గరకి పంపాల్సిందే.. వాడు అనుభవించాకే.. పెళ్లి చేసుకున్న వరుడు అనుభవించాలనే ఆంక్షలు విధించాడు.. ఆ సమయంలో స్త్రీ జాతిని రక్షించేందుకు జగన్మాత తిరుపతికి 2 కిలోమీటర్ల దూరంలోని అవిలాల గ్రామంలో కైకాల కులంలో గంగమ్మగా జన్మించిందని భావిస్తారు.. ఇక, యుక్తవయసుకొచ్చిన గంగమ్మపై యథావిధిగా పాలెగాడి కన్నుపడి ఆమెను బలాత్కరించబోయాడట. దీంతో గంగమ్మ తన విశ్వరూపాన్ని ప్రదర్శించిందట. తనను అంతమొందించేందుకు అవతరించిన పరాశక్తే గంగమ్మ అని తెలుసుకున్న పాలెగాడు పరుగులుపెట్టాడు.. దాక్కున్నాడు.. అలా దాక్కున్న పాలెగడిని భయటకు రప్పించేందుకు గంగమ్మ తల్లి వేరువేరు వేషాలను దరించిదట. అలా గంగమ్మ అనేక వేషాలు ధరించి మూడు రోజులపాటు పాలెగాడి కోసం గాలించింది.. అయినా పాలెగాడు దొరకకపోవడంతో నాలుగోరోజు గంగమ్మ దొరవేషం వేయడంతో.. తన ప్రభువైన దొర వచ్చాడనుకుని పాలెగాడు బయటకు రాగానే.. వాడి తల నరికి సంహరించిందని.. ఈ దుష్టశిక్షణను తలచుకుంటూ ఆ తల్లి తమను చల్లగా కాపాడాలని కోరుకుంటూ ఏటా ప్రజలు ఈ జాతర వైభవంగా జరుపుకోవడం అనవాయితిగా వస్తుంది

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు నిరసన సెగ

**జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోంజ్ గాంధీ నగర్ లో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 132 జయంతోత్సవాలలో భాగంగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి నిరసన సెగ తాకిందిపట్టణంలోని గాంధీనగర్ వద్ద అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమానికి వచ్చిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎదుట దుబ్బ నారాయణ అనే రైతు తనకు కొత్త పాసు ఇవ్వట్లేదని ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగిన ఇప్పటివరకు ఇవ్వడంలేదని విరక్తి చెందిన దళిత రైతు చాలా కాలంగా పాత పాసుబుక్కు ఉండ గా కొత్త పాసు బుక్ కొరకు దరఖాస్తు చేసుకోగా అధికారులు ఇవ్వడం లేదని నా కొడుకు చనిపోగా ఉన్న 10 గుంటలు భూమిలో పంటలు పండించుకోగా కొత్త పాస్ బుక్ లేదని అడ్డుకుంటున్నారని పనికిరాని పాస్ బుక్ ఎందుకని తగలబెడుతనని ఎమ్మెల్యే , ఎమ్మెల్సీ ముందట కింద పడేసి దగ్దం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

## జిల్లా కేంద్రంలో ప్రోటోకాల్ వివాదం

**నల్గొండ**

నల్లగొండ జిల్లా కేంద్రంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రోటోకాల్ వివాదం తలెత్తినీది. పట్టణ మర్రిగూడ బైపాస్ లోని అంబేద్కర్ విగ్రహానికి, స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కంటె ముందుగా..జిల్లా ఎస్పీ అపూర్వ రావు, అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా లు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఆ తర్వాత అక్కడికి ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వచ్చారు. అప్పటికే ఉన్నతాధికారులు నివాళులు అర్పించడం తెలుసుకున్న భూపాల్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు, అధికారులూ నచ్చజెప్పడంతో అయన అక్కడే ఉన్నారు. "అధికారులు నివాళులు అర్పించాక.. మనం ఇక్కడ ఉండటం ఎందుకు.. వెళ్లి పోదాం పదండి.." అని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## హైదరాబాద్ చేరుకున్న ఖర్గే

**హైదరాబాద్**

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే శుక్రవారం హైదరాబాద్ కు చేరుకున్నారు. అయనకు విమానాశ్రయం లో ఘన స్వాగతం లభించింది. ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మానిక్ రావ్ ఠాక్రే, టీపీసీసీ ఉపాధ్యక్షులు హర్కర వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి ఫేహీం తదితరులు ఖర్గేకు స్వాగతం పలికారు.

## అంబేద్కర్ స్ఫూర్తిని ముందుకు తీసుకెళతాం

**శామీర్ పేట**

డా.బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి శామీర్ పెట్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తరువాత రేవంత్ మాట్లాడుతూ దేశానికి గుర్తింపు రావడానికి మహాత్మా గాంధీ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఇద్దరే కారణం. తెలంగాణ రాష్ట్రాన్ని అంబేద్కర్ స్పూర్తితో ముందుకు తీసుకెళ్లాలి. అంబేద్కర్ స్పూర్తితో కాంగ్రెస్ దళితులకు ఎన్నో అవకాశాలు కల్పించింది. రాష్ట్రపతిగా, లోక్ సభ స్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా కాంగ్రెస్ అవకాశం కల్పించింది. భవిష్యత్ లో కూడా అంబేద్కర్ స్పూర్తిని కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తుంది. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించి అంబేద్కర్ స్పూర్తిని ముందుకు తీసుకెళతాం. శామీర్ పెట్ లో అంబేద్కర్ భవనానికి నా ఎంపీ నిధుల నుంచి 15 లక్షలు మంజూరు చేస్తా. అంబేద్కర్ భవన నిర్మాణానికి నా వంతు సహకారం అందిస్తా. ప్రగతి భవన్ ను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంగా మారుస్తామన్న మాటకు కట్టుబడి ఉన్నామని అన్నారు.

## మృతదేహంతో ధర్నా

**నల్గొండ**

నల్లగొండ జిల్లా -నిడమనూరు మండలం, వెంకన్నగూడెం లో బొమ్ము శివ అనే ఇంటి ముందు మృతదేహంతో ధర్నా నిర్వహించారు. నిడమనూరులోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్ బస్సు డ్రైవర్ గా పెద్ది సైదులు పని చేస్తున్నాడు. త్రిపురారం మండలం, కొనతాలపల్లి కి చెందిన పెద్ది సైదులు పై అక్రమ సంబంధంతో అనుమానంతో వెంకన్నగూడెం గ్రామానికి చెందిన వ్యక్తులు దాడి చేసారు. గాయపడ్డ సైదులును హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ పెద్ద సైదులు మృతి చెందాడు. దాంతో మృతుడి బంధువులు మృతదేహంతో అనుమానితుడు బొమ్ము శివ ఇంటిముందు మృతదేహంతో ధర్నా జరిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పికెట్ నిర్వహించారు.

## చంద్రబాబుకు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు

విజయవాడ

టీడీపీ అధినేత చంద్రబాబు పర్యటన నేపథ్యంలో హనుమాన్ జంక్షన్ వద్ద ఫ్లెక్సీలు కలకలం రేపాయి. గన్నవరం నియోజక వర్గంలో కీలక సమస్యలను ఎత్తిచూపుతూ, చంద్రబాబుని విమర్శిస్తూ ఫ్లెక్సీలు కనిపించాయి.డెల్టా షుగర్ ఫ్యాక్టరీని మూసివేయడం. మల్లవల్లి ఏపీఐఐసీ, గన్నవరం విమానాశ్రయ విస్తరణకు భూములు తీసుకుని అర్హులైన వారికి పరిహారం ఇవ్వకుండా మోసం. విజయవాడ ఇన్నర్ రింగురోడ్డు నిర్మాణంలో ఓ రౌడీ షీటరు హోటల్ కూల్చకుండా సపోర్ట్ చేయడం. రామవరప్పాడు కాల్వగట్లపై పేదల ఇళ్ళు కూల్చడం . హుదూద్ బాధితుల సాయం కోసం 50 లక్షలు విరాళంగా సేకరించి లోకేష్ కు ఇస్తే మాయం. పోలవరం కాల్వ, బ్రహ్మయ్య లింగం చెరువు అభివృద్ధి అంటూ మంత్రితో మట్టి దోపిడీ. లక్ష ఇళ్ళ పట్టాలంటూ పేదలకు స్థలాలు ఇవ్వకుండా మోసం. స్వాగతం పలకాల అంటూ నిలదీస్తూ చంద్రబాబు వచ్చే దారిలో పలుచోట్ల ఫ్లెక్సీలు వెలిసాయి.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# ఆచితూచి పొంగులేటీ అడుగులు

**హైదరాబాద్ :**

మ్మడి ఖమ్మం జిల్లాలో రాజకీయంగా పట్టున్న నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి. అలాంటి నేతకు బిఆర్ఎస్‌తో సంబంధాలు తెగిపోయాయ్. ఇప్పుడు ఆయన ఏ పార్టీ వైపు వెళతాడన్నది ఆసక్తికరంగా మారింది. నాలుగేళ్ల నుంచి బిఆర్ఎస్ అధిష్టానంపై మాజీ ఎంపి పొంగులేటి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 2018 ఎన్నికల్లో పొంగులేటి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ 2019 పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ సీటు ఇవ్వలేదు. అప్పటి నుంచి పొంగులేటిని పార్టీ అధినేత కేసీఆర్ దగ్గరకు రానివ్వడం లేదన్నది జనమెరిగిన సత్యం. కేసీఆర్ దగ్గరకు రానివ్వకపోయినప్పటికీ పార్టీ నాయకత్వం అంతా ఆయన చుట్టే తిరిగింది. ఎమ్మెల్యేలు పొంగులేటి వద్దకు వెళ్లకపోయినా జిల్లాలో రాజకీయం ఆయన చుట్టే తిరిగింది. బీఆర్ఎస్‌లో పొంగులేటి పని అయిపోయిందని అన్నప్పుడల్లా పొంగులేటి, కేటీఆర్ సమావేశం కావడం కేటిఆర్‌కు బొకేలు ఇచ్చిరావడం జరుగుతోంది. ఇది బీఆర్ఎస్ శ్రేణులను గందరగోళంలో పడేసింది. అసలు పొంగులేటి బిఆర్ఎస్‌లో ఉన్నారా ? ప్రతిపక్షంలో ఉన్నారా అన్న చర్చ కూడా జిల్లాలో చాలా కాలం సాగింది. పొంగులేటి మాత్రం జిల్లాలో ఎప్పుడు అసంతృప్తివాదిగానే ఉండిపోయాడు. ఆ అసంతృప్తి వాది ఇప్పుడు బిఆర్ఎస్‌కు పంటి కింద రాయిలా తయారయ్యాడు. మూడు నెలలుగా ముఖ్యమంత్రి కేసీఆర్ టార్గెట్‌గా పొంగులేటి విమర్శలు చేస్తున్నారు. పొంగులేటి జిల్లాకే పరిమితం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అసంతృప్తి నేతలన ఏకతాటిపైకి



తీసుకొస్తున్నాడట. దీంతో ఇక లాభం లేదనుకున్న బిఆర్ఎస్ నాయకత్వం వేటు వేసింది.పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని సస్పెండ్ చేయడంతో ఖమ్మం జిల్లాలో రాజకీయం వేడెక్కింది. ఆయన్ను టార్గెట్ చేస్తూ అధికార పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారు. పొంగులేటిని చేర్చుకోవద్దని..జాతీయ పార్టీలకు సలహాలు ఇస్తున్నారట. ఇప్పటి వరకు పొంగులేటి అడుగులు బిజెపి వైపు అంటూ ప్రచారం సాగింది. కాంగ్రెస్ పార్టీలోకి రావాలంటూ ఆ పార్టీ నేతలు ఆహ్వానిస్తూనే ఉన్నారు. చర్చలు జరపుతున్నామని భట్టి విక్రమార్క చెబుతుంటే తనకు మంచి స్నేహితుడంటూ రేవంత్ చెప్పుకొస్తున్నారు. జిల్లా నేతలు కూడా పొంగులేటి దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ పార్టీలోకి వస్తే బాగుంటుందని చెబుతున్నారట. ఇలాంటి సమయంలో పొంగులేటి చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ శ్రేణులకు పాలు పోసినట్లుగా మారిందట.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీకి మంచి పట్టు ఉందంటూ కామెంట్ చేశారు పొంగులేటి. దీంతో ఆయన కాంగ్రెస్ వైపు అడుగులు వేస్తారా అనే చర్చ సాగుతోంది. 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మంచి పట్టు ఉన్నట్లు స్పష్టమైంది. 2019 పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థి రేణుకచౌదరి ఖర్చు పెట్టకుండానే స్వల్ప మెజారిటీతో ఓటమి పాలవడం. హస్తం పార్టీకి బలమెంటో చెప్పకనే చెబుతోంది. ఈ కారణంగానే కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ వైపే పొంగులేటి పయనం ఉంటుందని నేతలు చర్చించుకుంటున్నారు.పొంగులేటి మిత్రుడిగా ఉన్న జూపల్లితో బిజెపి నాయకత్వం చర్చలు జరిపిందట. దీంతో పొంగులేటి కూడ బిజెపి వైపు వెళతాడా అన్న చర్చ ఒకవైపు నడుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో?పొంగులేటి బిజెపి వైపు మొగ్గ చూపుతాడా.. లేక కాంగ్రెస్ వైపు ఆసక్తి చూపిస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే అనుచరవర్గం మాత్రం?బిజెపి వైపు మొగ్గ చూపుతున్నాడని భావిస్తున్నారు. పొంగులేటి తనకు మంచి స్నేహితుడని బీజేపీ నేత కొండా విశ్వేశ్వరరెడ్డి వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది. కొండా వ్యాఖ్యలు ఈటల రాజేందర్‌తో పొంగులేటికి ఉన్న అనుబంధం చూస్తే ఆయన బిజెపి వైపు మొగ్గ చూపించవచ్చని చర్చించుకుంటున్నారు. రెండు జాతీయ పార్టీల నుంచి పొంగులేటి ఆహ్వానాలు వస్తున్నప్పటిక తన నెక్స్ట్ స్టెప్ ఎంటన్న దానిపై క్లారిటీ ఇవ్వడం లేదు. ఈ నెలలోనే పొంగులేటి భవిష్యత్ కార్యాచరణపై ప్రకటన చేస్తారని ఆయన అనుచరులు చెబుతున్నారు. పొంగులేటి ఎటువైపు మొగ్గ చూపుతారో తెలియదు కానీ జిల్లాలో మాత్రం రాజకీయంగా వేడి రగిలిస్తోంది.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే జగనన్నను ఆశీర్వదిస్తాయి

**కౌతాళం**

వలంటీర్లకు, సచివాలయ కన్వీనర్లకు మా నమ్మకం నువ్వే జగనన్న అనే నినాదంతో ప్రతి ఇంటికి వెళ్లే సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు జగనన్న సారథ్యంలో వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను ప్రతిఒక్కరికివివరించాలని బాపూరం వైసిపి యువ నాయకులు గురునాథ్ రెడ్డి తెలియజేశారు. వలంటీర్లు, గృహసారథులు ప్రజల అవసరాలు తీర్చే బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. శుక్రవారము మండల పరిధిలో దొమ్మల దీన్నే గ్రామల్లో నిర్వహిస్తున్న జగనన్నే మా నమ్మకం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమలు ఇంటింటి ప్రచారంలో గ్రామ వైకాపా నాయకులు కలిసి ఇంటింటికి తిరుగుతూ వైకాపా ప్రభుత్వంలో అందుతున్న పథకాలను ప్రజలకు వివరించారు. అదేవిధంగా లబ్ధిపొందిన వారితో గురునాథ్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న సారథ్యంలో మీకు



ఏలాంటి ఆంక్షలు లేకుండా సంక్షేమపథకాలు అందుతున్నాయా అని అడుగగా మాకు జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ప్రతి పథకం నేరుగా అందుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో మంత్రాలయం నియోజకవర్గ మనమంతా ఎమ్మెల్యే నాగిరెడ్డి ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు. జగనన్నే మా భవిష్యత్తు సిక్కర్లను లబ్దిదారులు అనుమతితో వారి ఇళ్లకు, సెల్ఫోన్లకు ఆయన అతికించారు. ఈ కార్యక్రమంలో , రాఘవ రెడ్డి, శ్రీనివాస రెడీ, జయపల్ వాలంటీర్లు సచివాలయం సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవభారత భాగ్య విధాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి

**నందికొట్కూరు**

బ్రాహ్మణ కొట్కూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్132వ, జయంతిని పురస్కరించుకొని, నందికొట్కూర్ మండలం టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షుడు గంటెపోగుజయాకర్ ,విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ అనే భావనకు రూపకల్పన చేసింది అంబేద్కర్, మొదటిసారిగా భారత్ అనే భావనను గుర్తించింది, రాజ్యాంగం లోనే భారత రాజ్యాంగం , ఆధునిక రాజ్యాంగా భారతదేశాన్ని అవతరింపజేసింది. ఆయన వెనుకబడిన వర్గాలకు, ఆరాధ్య దైవం, మొక్కవోని దీక్షితతో ఆయన నడిచిన బాట భావితరాలకు ఆదర్శనీయం ,స్ఫూర్తిదాయకం, సర్వ మానవ సమానత్వం, ధర్మ సంస్థాపనను, ప్రబోధించడానికి, కుల, మత ద్వేషాలనే, విపక్షాలను పెకలించి వేయడానికి నడుము కట్టిన మహనీయుడు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్





అని కొనియాడారు. జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ ఏం. ఖలీలుల్లా బేగ్, సీఎం మా బేగ్ ,మైనార్టీ నాయకుడు డాక్టర్ గఫార్, చంద్రకంటి అనిల్ కుమార్ ,మరియు తెలుగుదేశం కార్యకర్తలు చంద్రకంటి పౌలు, ఎల్ల రాజు,గంటెపోగు ఏసేపు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

**కోరుట్ల,**

వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్ కొనియాడారు..శుక్రవారం పట్టణంలోని నందిచౌరస్తా ప్రయాణ ప్రాంగణం వద్ద గుడ్ల ఎర్రన్న జ్ఞాపకార్థం కుమారుడు బిఆర్ ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక మున్సిపల్ కమిషనర్ అయాజ్ ప్రారంభించారు. తన తండ్రి మరణించి 25 సంవత్సరాలు పూర్తి అయినందున అతని ,జ్ఞాపకార్థం ఈ చలివేంద్రం ఏర్పాటు తోపాటు ప్రజాసేవా కార్యక్రమాలు చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని గుడ్ల మనోహర్ తెలిపారు. .ఆనంతరంఈ సందర్భంగా కమిాషనర్ ఆయాజ్ మాట్లాడుతూ మండుతున్న ఎండలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. కూల్ డ్రింక్స్ తాగి




ఆరోగ్యం పాడు చేసుకునే బదులు చలివేంద్రం ద్వారా మంచి నీటిని త్రాగడం ఉత్తమమని కమిషనర్ తెలిపారు..సామాజిక సేవ కార్యక్రమాలకు అందరూ ముందుకు రావాలని , చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన గుడ్ల మనోహర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, చింతామణి ప్రభు,యూత్ అధ్యక్ష కార్యదర్శులు జాల వినోద్,పుప్పాలనాగరాజు,ఉపాధ్యక్షులు బలిజ శివ,మైనారిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎండి అతీక్,ఎండి అర్బాజ్, ఇక్బాల్ , ఆటో షఫీ, ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# కేసీఅర్ రాజ్యాంగాన్ని అవమానించిన ద్రోహి

## రాజ్యాంగాన్ని మార్చాలని అంబేద్కర్ ను అవమాన పరిచాడు- వైఎస్ షర్మిల



**హైదరాబాద్**

ప్రపంచమంతా భారత రాజ్యాంగాన్ని ఇంతలా గౌరవించడానికి కారణం అంబేద్కర్. మన సమాజంలో అసమానతలు, అంటరానితనం లేదంటే అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తులే కారణమని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల అన్నారు. శుక్రవారం నాడు ఆమె పార్టీ నేతలతో కలిసి ట్యాంక్ బండ్ పై నున్న అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.షర్మిల మాట్లాడుతూ ఇంత గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించిన అంబేద్కర్ జయంతి సందర్భంగా వైయస్ఆర్ తెలంగాణ పార్టీ నివాళులు అర్పిస్తోంది. అంబేద్కర్ దళితులు, బలహీన వర్గాల కోసం ఎంతో పోరాడారు. గొర్రెల్లాగా ఉండకండి మిమ్మల్ని బలిస్తారు అని ప్రజల్ని చైతన్యం చేసి వారి హక్కుల కోసం కొట్లాడిన గొప్ప నాయకుడు మహనీయుడు అంబేద్కర్ . బలహీన వర్గాల కోసం అంతగా కొట్లాడి, గొప్ప రాజ్యాంగాన్ని రచిస్తే నేడు తెలంగాణలో అంబేద్కర్ కు గానీ , ఆయన రూపొందించిన రాజ్యాంగానికి గానీ, దళితులకు గానీ గౌరవం ఉందా? దళితుల కోసం అంబేద్కర్ గారు అంతగా పోరాటం చేస్తే కేసీఆర్ గారు దళితులను ఎంతగా అవమానించాడో అందరం చూశాం. దళిత ముఖ్యమంత్రి దగ్గర నుంచి దళిత బంధు వరకు కేసీఆర్ దళితులను మోసం చేశాడు. దళిత ముఖ్యమంత్రి ఒక మోసమైతే.. దళిత ఉప ముఖ్యమంత్రి అన్నది దళితులకు చేసిన ఇంకో అవమానం. డబుల్ బెడ్ రూం ఇల్లు అని, దళితులకు మూడెకరాల భూమి అని , ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా మోసగించారు. కార్పొరేషన్లకు లక్షల మంది లోన్ల కోసం ధరకాస్తు చేసుకుంటే ఇవ్వకుండా మోసం చేశారు. ఉచిత విద్యుత్తు అని మోసం చేశారు. దళిత బంధు అన్నింటికంటే పెద్ద మోసం. రాష్ట్రంలో అందరికీ దళిత బంధు ఇస్తామన్న కేసీఆర్ రాష్ట్రంలో ఉన్న 19 లక్షల దళిత కుటుంబాలలో ఎంత మందికి ఇచ్చారని ప్రశ్నించారు. కనీసం లక్షమందికి కూడా దళిత బంధు ఇవ్వలేదు.. కేవలం 32 వేల మందికి మాత్రమే దళిత బంధు అందింది. అంబేద్కర్ విగ్రహం పెట్టగానే దళితుల మీద, అంబేద్కర్ గారి మీద ప్రేమ ఉన్నట్లు కాదు. నిజంగానే దళితుల మీద.. అంబేద్కర్ మీద ప్రేమ ఉంటే వాళ్లకు.. మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితబంధు, కార్పొరేషన్ లోన్లు... ఇవ్వాల్సింది. దళితులకు కేసీఆర్ ఏవిధంగా న్యాయం చేశారని వైయస్ఆర్ తెలంగాణ పార్టీ ప్రశ్నిస్తోంది. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం పెట్టినంత మాత్రాన ప్రేమ ఉన్నట్లు కాదు. ఎప్పుడో హామీ ఇచ్చి ఎన్నికల సంవత్సరం వచ్చాక విగ్రహం వచ్చింది. ఎన్నికల వేళ అంబేద్కర్ విగ్రహాన్ని పెడితే కేసీఆర్ కు అంబేద్కర్ మీద గౌరవం ఉన్నట్లా? కేసీఆర్ రాజ్యాంగాన్ని అయినా గౌరవించాడా అంటే.. రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడి దేశ రాజ్యాంగంతో పాటు అంబేద్కర్ ని కూడా అవమానించాడని విమర్శించారు. ఒక నియంతలా పాలిస్తూ అంబేద్కర్ గారి వారసుడిని అని చెప్పుకోవడానికి కేసీఆర్ కి సిగ్గుండాలని అన్నారు. కేసీఆర్ 80 వేల పుస్తకాలు చదివిన అపరమేధావిని అని చెప్పుకుంటున్నాడు.. కానీ కేసీఆర్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగాన్ని చదవలేదు. కాబట్టి ఒక నియంతలా పరిపాలిస్తున్నాడు. వైఎస్సార్ ఖీ తెలంగాణ పార్టీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కేసీఆర్ కేసీఆర్ కు బహుమతిగా పంపిస్తోంది. కేసీఆర్ ఈ పుస్తకం చదివితే నియంత పాలన పోయి మన రాష్ట్రంలో కూడా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలవుతుందేమో చూడాలని షర్మిల అన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై అంతా రివర్స్ !

**విశాఖపట్టణం:**

ఊరించి ఊరించి ఉసూరుమనిపించారు కేంద్ర మంత్రి కులస్తే . రోజ్ గార్ మేళా లో పాల్గొనడానికి వైజాగ్ కు వచ్చిన కేంద్ర ఉక్కుశాఖ సహాయ మంత్రి రిపోర్టర్ లు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ స్టీల్ ప్లాంట్ ను ఇప్పటికిప్పుడే అమ్మబోవడం లేదని పైగా దానిని బలోపేతం చేసే చర్యలు చేపడుతున్నట్టు అన్నారు . దీనితో ఒక్కసారిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేగింది . స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ పై కేంద్రం వెనక్కి తగ్గిందంటూ ప్రచారం సాగింది . దానితో ఆ క్రెడిట్ ను క్లెయిమ్ చేసుకోవడానికి అన్ని పార్టీలు రంగం లోకి దిగాయి . కానీ సాయంత్రానికి సీన్ రివర్స్ అయింది. ఒకవైపు ఇదంతా తాము వైజాగ్ లో అడుగుపెట్టాకే జరిగింది అనీ , ఇూఎ లో భాగంగా సింగరేణి తరపున బిడ్డింగ్ వేస్తామని అనగానే కేంద్రం దిగి వచ్చింది అని ఃఖీూ నేతలు అన్నారు . ఏకంగా హరీష్ రావు లాంటి సీనియర్ నేత కూడా ఇదంతా తమ క్రెడిట్ నే అనడం తో ఏపీలోని అధికార వైసీపీ సెల్ఫ్ డిఫెన్స్ లో పడినట్లయింది . పైగా ఏపీ మంత్రులు కనీసం స్టీల్ ప్లాంట్ ను కూడా కాపాడుకోలేక పోయారంటూ అనడం తో వైసీపీ ఒక్కసారిగా ఃఖీూ పై మండిపడింది . మరోవైపు సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ లాంటివారు కూడా కేంద్ర మంత్రి ప్రకటనను సమర్ధిస్తూ మాట్లాడారు . అయితే వందల రోజుల నుండి దీక్షలు చేస్తున్న స్టీల్ ప్లాంట్ పరిరక్షణ సమితి మాత్రం కేంద్రమంత్రి వ్యాఖ్యలపై అనుమానాలు వ్యక్తం చేసింది . ఈలోపు వారిని వచ్చి తనను కలవాలని కేంద్రమంత్రి నుండి పిలుపు రావడం తో వారు ఏదో ఒక శుభవార్త వినకపోతామా అని విశాఖ లోని నోవాటెల్ కు వెళ్లారు . స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ రద్దు పై ఎంతో ఆశతో నోవాటెల్ కు వెళ్లిన ఉక్కుపరిరక్షణ సమితి కార్యకర్తలకు , వైసిపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లకు ఒక్కసారిగా ఆశాభంగం అయింది . తాను స్టీల్ ప్లాంట్ ను లాభాల బాట పట్టించే మార్గాలపై దృష్టి పెట్టామని మాత్రమే చెప్పానని ప్రవేటీకరణ రద్దు అంశం తన పరిధి లోనిది కాదని స్పష్టం చేసారు . పైగా కేంద్ర సహాయ మంత్రినైన తాను కేబినెట్ తీసుకున్న నిర్ణయం పై ఎలా మాట్లాడుతానని కార్మిక నేతలకు తెలిపారు . కేవలం ఉద్యోగ ,కార్మిక సంఘాల అభిప్రాయాలను కేంద్ర పెద్దల దృష్టికి తీసుకు వెళతానని వారికి చెప్పారు . దీనితో ఒక్కసారిగా దిగాలుపడిన విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి నేతలు హోటల్ నుండి బయటకు వచ్చారు .నిజంగా స్టీల్ ప్లాంట్ పై రద్దు నిర్ణయం వెలువడుతుంది అనుకుని ఆ క్రెడిట్ లో తమ భాగం లేకపోతే ఎలా అని అనుకున్నారో ఏమో గానీ అటు వైసిపీ ,ఇటు బీజేపీ నేతలు నోవాటెల్ వద్దకు చేరుకున్నారు . చివరకు విషయం తెలిసి దాన్ని కవర్ చేసుకునే ప్రయత్నం చేసారు . ఃఖీూ పార్టీ వైజాగ్ లో అడుగుపెట్టడం , స్టీల్ ప్లాంట్ కు ముడిసరుకు అందించే బిడ్డింగ్ లో తాము పాల్గొంటామని కెసిఆర్ అనడం ,సింగరేణి నుండి ప్రతినిధులు రావడం ఆ తెల్లారే కేంద్రమంత్రి విశాఖ వచ్చి ఇలా గందరగోళ ప్రకటనలు చేయడం చూస్తుంటే ఏదో పెద్ద వ్యూహమే రాజకీయంగా అమలు కాబోతుంది అంటున్నారు విశ్లేషకులు . మరి స్టీల్ ప్లాంట్ కేంద్రంగా జరుగుతున్న ఈ రాజకీయాల్లో లోగుట్టు ఏంటో ఆ పెరుమాళ్ళకే ఎరుక అంటున్నారు సామాన్యులు

# వంద కోట్ల టర్నోవర్

## మే 1నుంచి అలా కుదరదు!

**ముంబై :**

వ్యాపార సంస్థలకు సంబంధించి జీఎస్టీ కొత్త రూల్ మే ఒకటవ తేదీ నుంచి అమల్లోకి వస్తోంది. రూ.100 కోట్లు అంతకు మించి టర్నోవర్ ఉన్న సంస్థలు తమ ఎలక్ట్రానిక్ ఇన్ వాయిస్ లను జారీ చేసిన వారం రోజుల లోపే ఐఆర్పీ (ఇన్ వాయిస్ రిజిస్ట్రేషన్ పోర్టల్)లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుందని జీఎస్టీ నెట్ వర్క్ తెలిపింది. ప్రస్తుతం వ్యాపార సంస్థలు తమ ఎలక్ట్రానిక్ అన్ వాయిస్ లను జారీ చేసిన తేదీతో సంబంధం లేకుండా ఐఆర్పీలో అప్ లోడ్ చేస్తున్నాయి. ఇకపై అలా కుదరదు. వంద కోట్లు అంతకు మించి వార్షిక టర్నోవర్ ఉంటే పన్ను చెల్లింపుదారులు ఈ ఇన్ వాయిస్ ఐఆర్పీ పోర్టల్ లో తమ పాత ఇన్ వాయిస్ లను అప్ లోడ్ చేయడానికి కాల పరిమితిని విధించాలని ప్రభుత్వం నిర్ణయించిందని జీఎస్టీ నెట్ వర్క్ పేర్కొంది. ఈ కొత్త రూల్ మే 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుంది. ఈ పరిమితి ఇన్ వాయిస్ లకు మాత్రమే వర్తిస్తుంది. డెబిట్ లేదా క్రెడిట్ నోట్ లను నివేదించడంలో ఎలాంటి కాల పరిమితి లేదు. జీఎస్టీ చట్టం ప్రకారం.. ఐఆర్పీలో ఇన్ వాయిస్ లు అప్ లోడ్ చేయకపోతే వ్యాపార సంస్థలు ఇన్ పుట్ ట్యాక్స్ క్రెడిట్ పొందలేవు. ప్రస్తుతం 10 కోట్లు, అంతకంటే ఎక్కువ టర్నోవర్ ఉన్న వ్యాపార సంస్థలు అన్నీ బీ2బీ లావాదేవీల కోసం ఎలక్ట్రానిక్ ఇన్ వాయిస్ ను రూపొందించడం తప్పనిసరి. జీఎస్టీ చట్టం ప్రకారం.. 2020 అక్టోబర్ ఒకటో తేదీ నుంచి 500 కోట్ల కంటే ఎక్కువ టర్నోవర్ ఉన్న కంపెనీలకు బిజినెస్ టు బిజినెస్ లావాదేవీల కోసం ఈ ఇన్ వాయిస్ ను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఆ తర్వాత 2021 జనవరి 1వ తేదీ నుంచి 100 కోట్లకు పైగా టర్నోవర్ ఉన్న వారికి కూడా దీన్ని వర్తింపజేసింది. 2021 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 50 కోట్ల కంటే ఎక్కువ టర్నోవర్ ఉన్న కంపెనీలు బీ2బీ ఈ ఇన్ వాయిస్ లను సమర్పిస్తున్నాయి. అయితే 2022 ఏప్రిల్ 1 నుంచి ఆ పరిమితి 20 కోట్లకు, 2022 అక్టోబర్ 1 నుంచి 10 కోట్లకు తగ్గించారు.

ప్రజాతపన prajathapana.com

# ఆకట్టుకోని శాకుంతలం



సమంత ప్రధాన పాత్రలో గుణశేఖర్ తెరకెక్కించిన దృశ్యకావ్యం 'శాకుంతలం' ఇందులో దేవ్ మోహన్ హీరో. పాన్ ఇండియా రిలీజ్ చేశారు. ఈ సినిమా ఎలా ఉంది? 'యశోద' తర్వాత సమంత మరో విజయం అందుకున్నారా లేదా గుణశేఖర్ సినిమాల్లో వీఎఫ్ఎక్స్ వీక్ అనే విమర్శను అధిగమించారా లేదావిశ్వామిత్రుని తపస్సు భంగం చేయడానికి మేనక (మధుబాల)ను ఇంద్రుడు భూలోకానికి పంపిస్తాడు. తపస్సు భంగం కావడమే కాదు. వాళ్ళిద్దరూ శారీరకంగా ఒక్కటి అవుతారు. ఫలితంగా మేనక ఓ అమ్మాయికి జన్మ ఇస్తుంది. ఆ చిన్నారిని భూలోకంలో వదిలి స్వర్గానికి వెళ్ళిపోతుంది. అడవిలో చిన్నారిని చూసిన కణ్వ మహర్షి శకుంతల అని పేరు పెట్టి కన్న బిడ్డలా పెంచుతాడు. కట్ చేస్తే... శకుంతల పెద్దది అవుతుంది. ఓ రోజు కణ్వ మహర్షి ఆశ్రమానికి వచ్చిన దుష్యంత మహారాజు (దేవ్ మోహన్)... శకుంతల (సమంత)ను చూస్తాడు. ఒకరిపై మరొకరు మనసు పడతారు. గంధర్వ వివాహం చేసుకుని ఒక్కటి అవుతారు. రాజ్యానికి వెళ్ళిన తర్వాత సకల రాచ మర్యాదలతో ఆహ్వానించి, మహారాణిగా ప్రజలకు పరిచయం చేస్తానని చెబుతాడు. శకుంతల గర్భవతి అవుతుంది. ఎంతకూ దుష్యంతుడు రాకపోవడంతో అతడి దగ్గరకు వెళుతుంది. కణ్వ మహర్షి ఆశ్రమానికి తాను వెళ్ళిన విషయం గుర్తుంది కానీ శంకుతల ఎవరో తనకు తెలియదని దుష్యంత మహారాజు చెబుతాడు. అతడు ఎందుకు అలా చెప్పాడు? నిండు సభలో శకుంతలకు జరిగిన అవమానం ఏమిటి? ఆ తర్వాత ఏమైంది? మధ్యలో దుర్వాస మహాముని (మోహన్ బాబు) పాత్ర ఏమిటి? దుష్యంతుడు, శకుంతల చివరకు ఎలా ఒక్కటి అయ్యారు? అనేది సినిమా. విశ్లేషణ వెండితెరపై 'శాకుంతలం' మొదలైన కాసేపటి ప్రేక్షకుడి మదిలో కలిగే మొదటి సందేహం 'త్రీడీలో ఎందుకు సినిమా చూపిస్తున్నారు? టూడీలో చూపిస్తేనే బావుండేది ఏమో!?' అని! బహుశా... ఈ మధ్య కాలంలో ఇంత వరస్ట్ త్రీడీ వర్క్ ప్రేక్షకులు చూసి ఉండరు. కథ, కథనం, సన్నివేశాల్లో ఎంత బలం ఉంది? వంటి సంగతులు తర్వాత! 'శాకుంతలం' థియేటర్లలో అడుగుపెట్టిన ప్రేక్షకులపై పడిన మొదటి దెబ్బ... విజువల్ ఎఫెక్ట్స్ ఔ త్రీడీ వర్క్! గుణశేఖర్ ఊహలో తప్పు లేదు. కానీ, ఆ ఊహ తెరపైకి ఎంత అందంగా వచ్చింది? అనేది ముఖ్యమే కదా! ప్రేక్షకుడికి ఆ ఊహ తెలిసినపుడేగ. విజయం వరించేది! ఆయన ఊహ విజువలైజేషన్ రూపంలోకి రాలేదనేది ముమ్మాటికీ నిజం! గ్రీన్ మ్యాట్ మీద సినిమా తీసి విజువల్ ఎఫెక్ట్స్ చేయించడం అంత సులభం కాదు సుమా! ఓ సన్నివేశంలో నటీనటులు స్పష్టంగా కనిపిస్తే... మరో సన్నివేశంలో చాలా చిన్నగా కనబడతారు. అదేమి విచిత్రమో!?విజువల్ ఎఫెక్ట్స్, త్రీడీ వర్క్ బాలేదంటే సన్నివేశాల్లో అసలు బలం లేదు. కథలో బలమైన సంఘర్షణ లేదు. దేవ్ మోహన్, సమంత మధ్య కెమిస్ట్రీ కుదరలేదు. ఓ మాట చెప్పాలి... ప్రేమకథలో, సన్నివేశాల్లో బలం కంటే హీరో హీరోయిన్స్ మధ్య కెమిస్ట్రీ కుదిరితే సినిమా పాస్ అయిపోయినట్టే! ఇక్కడ అది కూడా లేదు. దాంతో సీరియల్ సాగినట్లు సన్నివేశాలు సాగాయి. రణభూమిలో యుద్ధ సన్నివేశాలు సైతం పేలవంగా సాగాయి. ఎప్పుడు అయిపోతుందా? అన్నట్లు ఉందీ సినిమా.అందరికీ తెలిసిన కథను మళ్ళీ చెప్పడం దర్శకుడికి కత్తి మీద సాము లాంటి వ్యవహారం. అందులోనూ ఎటువంటి మలుపులు లేని అభిజ్ఞాన శాకుంతలం కథను యథాతథంగా తీయాలనుక ౦న్నప్పుడు. ప్రతి సన్నివేశం ఓ దృశ్య కావ్యం అన్నట్లు ఉంటే తప్ప ప్రేక్షకుడ్ని థియేటర్లో కూర్చోబెట్టడం కష్టం. గుణశేఖర్ వంటి దర్శకుడికి ఇవేవీ తెలియనివి కాదు. అయితే... ఆయన లెక్క తప్పింది. దేవ్ మోహన్ బదులు తెలుగు హీరో ఎవరినైనా తీసుకుని ఉంటే బావుండేది. సమంత కంటే ఆయనకు ఎక్కువ స్క్రీన్ స్పేస్ లభించింది. సమంతను చూడాలని థియే ౦టర్లకు వచ్చిన ప్రేక్షకులకు ఇదీ మింగుడు పడని అంశమే. మణిశర్మ స్వరాలు మధ్య మధ్యలో మనసుకు ఊరట కలిగించాయి. ఆయన సంగీతం కాస్త స్వాంతన చేకూర్చింది. వరస్ట్ త్రీడీ వర్క్ కారణమో? లేక మరొకటో? సినిమాటోగ్రఫీ బాలేదు. నిర్మాతలు ఖర్చు పెట్టినట్టు తెరపై సన్నివేశాలు చూస్తే అర్థం అవుతూ ఉంటుంది. అయితే, వాళ్ళ ఖర్చు అంతా బూడిదలో పోసిన పన్నీరే. తెలుగులో సమంత తొలి సినిమా 'ఏ మాయ చేసావె' ప్రేమకథే. అందులో ఆమె నటనకు ఎంతో మంది ముగ్ధులయ్యారు. ఆ తర్వాత పలు చిత్రాల్లో సమంత అద్భుతంగా నటించారు. అయితే, శకుంతల పాత్రకు సమంత సూటవ్వలేదని అనిపిస్తుంది. సొంత డబ్బింగ్గా మైనస్సే. ప్రేమకథ కంటే భావోద్వేగభరిత సన్నివేశాల్లో నటిగా అనుభవం చూపించారు సామ్. దేవ్ మోహన్ రూపం బావుంది కానీ నటన బాలేదు. మేనకగా మధుబాలను చూడలేం. గౌతమి, అనన్యా నాగళ్ళ, జిష్షుసేన్ గుప్తా, శివ బాలాజీ, కబీర్ సింగ్, సచిన్ ఖేడేకర్ సహా చాలా మంది తారాగణం తెరపై కనిపించారు. ఎవరూ గుర్తుంచుకునేంత రీతిలో నటన కనబరచలేదు.దుర్వాస మహాముని పాత్రలో మోహన్ బాబు కాసేపు కనిపించారు. కంచు కంఠం తో డైలాగులు చెబుతూ సన్నివేశాలకు ప్రాణం పోశారు. పతాక సన్నివేశాల్లో శకుంతల, దుష్యంతుల కుమారుడిగా అల్లు అర్హ కనిపించారు. ఆ చిన్నారి నటన ముద్దొస్తుంది. తెలుగు డైలాగలను అర్హ చక్కగా చెప్పింది. శకుంతలను కాళిదాసు శృంగార నాయికిగా అభిజ్ఞాన శాకుంతలంలో వర్ణించారు. సమంతను ఆ విధంగా చూపించడంలో గుణశేఖర్ ఫెయిల్ అయ్యారు. నటీనటుల ఎంపికలోనూ ఆయన ఫెయిలే. సినిమాలో ప్రేమా లేదు, గీమా లేదు. ఏ దశలోనూ ఆకట్టుకోదు. సన్నివేశాల్లో సాగదీత, వరస్ట్ త్రీడీ వర్క్ వెరసి ప్రేక్షకుల కళ్ళను కష్టపెడతాయి. థియేటర్లలో చివరి వరకూ కూర్చోవాలంటే చాలా ఓపిక కావాలి. శాకుంతలం... ప్రేక్షకుడి సహనానికి పరీక్ష! పతాక సన్నివేశాల్లో అర్హ నటన అల్లు అభిమానులకు, ప్రేక్షకులకు నచ్చుతుంది.

## ఏజెంట్ నుంచి 'ది గాడ్' గా డినో మోరియా పరిచయం



యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ డైరెక్టర్ సురేందర్ రెడ్డి క్రేజీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఏజెంట్ లో పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాక్షి వైద్య అఖిల్ కు జోడిగా కనిపిస్తుండగా, మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ రోజు, ఏజెంట్ నుంచి డినో మోరియాను 'ది గాడ్' గా పరిచయం చేశారు. రాజ్, అక్సర్, జూలీ మొదలైన చిత్రాలలో తన పాత్రలకు పేరుపొందిన బాలీవుడ్ స్టార్ డినో మోరియా..చేతిలో మెషిన్ గన్‌తో పోస్టర్‌లో పవర్ ఫుల్ గా కనిపిస్తున్నాడు. అతని పొడవాటి జుట్టు, నెరిసిన గడ్డం , ముఖం మీద గాయాలు ఈ పాత్రను మరింత డెడ్లీ గా ప్రజెంట్ చేస్తున్నాయి. మొదటి రెండు పాటల్లానే నిన్న విడుదలైన మూడో పాట రామాకృష్ణ కూడా చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. హిప్ హాప్ తమిళ ఈ చిత్రానికి సంగీతం అందించారు.ఈ చిత్రానికి కథను వక్కంతం వంశీ అందించారు. రసూల్ ఎల్లోర్ కెమెరా మెన్ గా పని చేస్తున్నారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్, అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్టర్.ఏప్రిల్ 28న తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా విడుదల కానున్న ఈ చిత్రానికి అజయ్ సుంకర, దీపా రెడ్డి సహ నిర్మాతలు.

తారాగణం: అఖిల్ అక్కినేని, సాక్షి వైద్య, మమ్ముట్టి

## ఆకట్టుకున్న 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు-500143' గ్లింప్స్



యూత్ ఆడియన్స్ కనెక్ట్ అయ్యే సినిమాలను తెరకెక్కించడానికి ఆసక్తి చూపుతున్నారు నేటితరం దర్శకనిర్మాతలు. ఈ క్రమంలోనే ఓ యదార్ధ సంఘటనను తీసుకొని ఎంతో ఆసక్తికరంగా మలిచారు డైరెక్టర్ శ్రీనాథ్ పులకురం. దీనికి 'ప్రభుత్వ జూనియర్ కళాశాల పుంగనూరు-500143' టైటిల్ ఫిక్స్ చేసి యువత నచ్చేలా ఆ వాస్తవ కథకు తెరరూపమిస్తున్నారు.ఇప్పటికే షూటింగ్ ఫినిష్ చేసుకున్న ఈ సినిమా రిలీజ్ కు సిద్దమైన క్రమంలో ప్రమోషన్స్‌పై ఫోకస్ పెట్టారు మేకర్స్. ఇంటర్మీడియట్ టీనేజ్ లవ్ స్టోరీగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ 'ప్రభుత్వ జూనియర్ కళాశాల' చిత్రంలో ప్రణవ్ సింగంపల్లి, షాజ్ఞ శ్రీ వేణున్, రామ్ పటాస్, తేజ గౌడ్, బాంబే పద్మ, శ్రీమునిచంద్ర, మండపేట మల్లిక జాగుల ముఖ్యపాత్రల్లో నటించారు. తాజాగా ఒక గ్లింప్స్ వీడియో రిలీజ్ చేయగా ఆ గ్లింప్స్ సినిమా మీద ఒక్కసారిగా బజ్ పెరిగి పోయింది. 'తెల్లవారు జామున మంచు పోగలాంటి ప్రేమ అనే వలయంలో చిక్కుకున్న ప్రేమికుల కోసం ఈచిత్రం' తో ఆ గ్లిమ్ప్సె ఆకట్టుకునే విధంగా వీడియో సాగుతోంది. ఇక ఈ మధ్యనే ఈ సినిమా ఆడియో హక్కులను ఫాన్సీ రేటుకు టీ సిరీస్ తెలుగు సంస్థ దక్కించుకుంది. బ్లాక్ ఆంట్ పిక్చర్స్ మరియు శ్రీనాథ కథలు సంయుక్తంగా అన్ని హంగులు జోడించి రూపొందించిన ఈ సినిమా శ్రీమతి కొవ్వూరి అరుణ సమర్పణలో భువన్ రెడ్డి కొవ్వూరి నిర్మాతగా వ్యవహరించారు. కార్తీక్ రోడ్రీగుజ్ స్వరాలను అందించగా క్రమాన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ను అందించారు. శ్రీ సాయి కిరణ్ గారు లిరిక్స్ అందించారు . నిఖిల్ సురేంద్రన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. ఎడిటింగ్ కోదాటి పవన్ కళ్యాణ్. వంశి ఉదయగిరి కో- డైరెక్టర్‌గా పని చేశారు. అన్ని వర్గాల ఆడియన్స్‌ని అలరించేలా ఈ సినిమా రూపొందించామని, ఈ సినిమాతో ప్రేక్షకులకు ఓ కొత్త ఫీల్ దొరుకుతుందని దర్శకనిర్మాతలు తెలిపారు

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950